


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com





visit us @ http://epaper.suryaa.com

శుక్రవారం | 16 ఫిబ్రవరి 2024 | విజయవాడ

సంపుటి 17 | సంచిక 113

| పేజీలు 8+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi


ఆనుగ్రహం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయనం - శిశిర ఋతువు, మాఘ మాసం శుద్ధ సప్తమి ఉ.7.48, భరణి మ.2.20 వ్యర్జ్యం రా.2.01 నుంచి మ.3.35
రాహుకాలం మ.3.00 నుంచి 4.30 వరకు, దుర్ముహూర్తం ఉ.8.49 నుంచి 9.35 వరకు తిరిగి మ.12.38 నుంచి 1.24 వరకు

## ఎలక్టోరల్ బాండ్స్

# రాజ్యాంగ విరుద్ధం

ఆర్టికల్ 19(1), సమాచారహక్కు చట్టం 4(1)లకు విఘాతం



6 లో

● సుప్రీం కోర్టు సంచలన తీర్పు! ● ప్రజల ప్రాథమిక హక్కులను ఉల్లంఘిస్తున్నాయని ఆగ్రహం ● ఆర్టికల్ 19(1)తో పాటు సమాచార హక్కు చట్టానికి విఘాతం ● నల్లధనాన్ని అరికట్టడానికి ఎలక్టోరల్ బాండ్లు ఒక్కటే మార్గం కాదని వ్యాఖ్య ● బాండ్ల జారీని తక్షణమే నిలిపివేయాలని బ్యాంకులకు సర్వోన్నత న్యాయస్థానం ఆదేశం ● కేంద్ర ప్రభుత్వంతో సహా రాజకీయ పార్టీలకు బిగ్ షాక్

## వివాదాల పుట్ట

కాళేశ్వరం 5 కహానీ

# మేడిగడ్డ






3 లో

● నిర్మాణ సంస్థ యు -టర్న్ ● సాగునీటి శాఖ, గుత్తేదారుల దోబూచులాట ● త్రిశంకు స్వర్గంలో కాళేశ్వరం ● మేడిగడ్డపై కింకర్తవ్యం ● మరమ్మతులా... పునర్నిర్మాణమా ● ఎటూ తేల్చుకోలేని రేవంత్ రెడ్డి సర్కారు ● ఈ నాన్చివేత ఇంకెన్నాళ్లు? ● రూ.3,348.24 కోట్ల చెల్లింపులు సైతం పూర్తి ● కాపర్ డ్యామ్ నిర్మాణం అనివార్యమా ● మరో 55.75 కోట్లపై నోరు మెదపని ఇరిగేషన్ శాఖ ● సమన్వయ లోపం సాగునీటికి శాపం

## వరుసగా మూడో రోజూ లాభాల్లో సూచీలు



5 లో

● 228 పాయింట్లు లాభపడ్డ సెన్సెక్స్ ● 71 పాయింట్లు పెరిగిన నిఫ్టీ ● ఆరున్నర శాతం లాభపడ్డ ఎం అండ్ ఎం షేరు విలువ

## ఆరోగ్య కారణాలతోనే పోటీకి దూరం




6 లో

● రాయబరేలీ ప్రజలకు కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు సోనియా లేఖ ● తన రాజకీయ ప్రయాణంలో తిరుగులేని మద్దతు ఇచ్చినందుకు కృతజ్ఞతలు

## క్యాన్సర్‌కు వ్యాక్సిన్ వస్తోంది

● త్వరలోనే అందుబాటులోకి తెస్తున్నాం ● రష్యా శాస్త్రవేత్తలు వ్యాక్సిన్‌ను తయారు కీలక దశకు చేరింది ● రష్యా దేశ అధ్యక్షుడు పుతిన్ ప్రకటన



6 లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## సర్కారు బంజారాల

# పక్షపాతి

● ఇందిరమ్మ రాజ్యంలో అంతా సుభిక్షం ● గిరిజన హక్కులు కాంగ్రెస్‌తోనే సాధ్యం ● పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు కోసం కృషి చేయండి ● ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ● బంజారా భవన్‌లో సంత్ శ్రీ సేవాలాల్ 285 జయంతి



6 లో

# కాగ్ కన్నెర్ర



6 లో

● దుబారా పెంచారు-ఫాయిదా మరిచారు ● అసెంబ్లీలో నివేదికతో సర్కారీ డొల్లతనం బట్టబయలు ● కాళేశ్వరంపై కీలక అంశాల ప్రస్తావన

## మీ సేవలకు సెల్యూట్

● వాలంటీర్లు నా సైన్యం.. పేదలకు సేవ చేసే వారు వాలంటీర్లే ● నా సైన్యం 2.60 లక్షల మంది వాలంటీర్లే ● మన సచివాలయ వ్యవస్థ తులసి మొక్క ● వాలంటీర్లు రేపు కాబోయే లీడర్లు ● యుద్ధానికి సిద్ధమా అని వాలంటీర్లను ప్రశ్నించిన సీఎం ● చంద్రబాబు పాలన విష వృక్షం.. మన పాలన కల్పవృక్షం ● బాబుకు ఓటు వేస్తే ఏం జరుగుతుందో ప్రతి ఇంటికి వెళ్లి చెప్పాలి ● ఏపీ సీఎం జగన్



2 లో

## అంతా ఇంతే!




వాలంటీర్లు ఈసారి చేర్పులు మార్పుల్లో ఎమ్మెల్యే టికెట్లు అడుగుతున్నారు

## జగన్ కటింగ్ మాస్టర్

● చట్టాన్ని ఉల్లంఘిస్తే ఎవరికైనా శిక్ష తప్పదు ● దొంగ ఓట్లతో గెలవాలని వైసీపీ యత్నం ● సజ్జల ఇచ్చేవన్నీ పనికిమాలిన సలహాలు.. జగన్ ఒక 420 ● విజయనగరం జిల్లా రాజాం శంఖారావం బహిరంగ సభలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్



2 లో

దొంగ ఓట్లతో వచ్చే ఎన్నికల్లో విజయం సాధించాలని వైసీపీ చూస్తోందని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ ఆరోపించారు. స్వయంగా సీఎం సలహాదారే దొంగ ఓట్లు వేసేందుకు సిద్ధమైన పరిస్థితి నెలకొందన్నారు. విజయనగరం జిల్లా రాజాంలో నిర్వహించిన శంఖారావం బహిరంగసభలో ఆయన మాట్లాడారు. వైసీపీ ప్రభుత్వ తీరుపై విమర్శలు గుప్పించారు. ఉద్యమాల పోరాటాల గడ్డ ఉత్తరాంధ్ర. ఎన్ని కేసులు పెట్టినా భయపడని కార్యకర్తలకు నా వందనం.

ఇన్నాళ్లు గుడ్డి గుర్రానికి

## పళ్లు తోమారా?



2 లో

● మీ చేతకాని తనానికి ఉమ్మడి రాజధాని అడుగుతున్నారా? ● సీఎం జగన్ మోహన్ రెడ్డి పై షర్మిల ఫైర్ ● ఐదేళ్లు అధికారాన్ని ఇస్తే విభజన హామీలు ఒక్కటి కూడా అమలు కాలేదు ● రాష్ట్రాన్ని అప్పు లాంధ్రప్రదేశ్‌గా మార్చేశారు ● మూడు రాజధానుల పేరుతో జగనన్న మూడు ముక్కలాట ఆడారు ● ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల

## ఏపీలో నిరంకుశ పాలన



● రాష్ట్రంలో అవినీతి రాజ్యమేలుతోంది ● తిరుపతిలో 35వేల దొంగ ఓట్లు నమోదు చేయించారు ● ఇసుక అక్రమాలపై కోర్టు కూడా నిర్ణయం తీసుకోబోతోంది ● ఇసుక మైనింగ్‌పై బీజేపీ పోరాటం కొనసాగుతుంది ● ఏపీ బీజేపీ అధ్యక్షురాలు పురందేశ్వరి

2 లో

# పర్యావరణాన్ని చెరపట్టి ఇసుక దోచేస్తున్నారు

గుంటూరు, సూర్య ప్రత్యేక ప్రతినిధి : వైసీపీ పాలకులకు ప్రజా క్షేమం, పాలన అనేవి ఏనాడూ పట్టలేదు. వనరులను దోచుకోవడమే ధ్యాస. పాలన మొదలుపెట్టిన తొలి నెలలోనే ఇసుక దోపిడీ కోసమే భవన నిర్మాణ కార్మికులను రోడ్డునపడేశారు. రాష్ట్రంలో ఇసుక అక్రమ తవ్వకాలు నిజమేనని కేంద్ర ప్రభుత్వం కూడా హైకోర్టుకు తెలిపిందంటే వైసీపీ దుర్మార్గం ఏ స్థాయిలో ఉందో ప్రజలందరికీ తెలియచెప్పాలని జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఇసుక అక్రమ తవ్వకాలు రోజు రోజుకీ పెరిగి పోతున్నాయన్నారు. ఇసుక దోపిడీపై పవన్ కళ్యాణ్ గురువారం మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్టీ ముఖ్యులతో చర్చించారు. ఈ సందర్భంగా ఇసుక అక్రమ తవ్వకాలపై రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన ఆదేశాలు, నదీ తీరాల వెంబడి భారీ యంత్రాలతో చేస్తున్న దోపిడీ గురించి పవన్ కళ్యాణ్ కి వివరించారు. గుంటూరు జిల్లాలో కృష్ణా నదిలో అడ్డగోలుగా తవ్వేయడం వల్ల ఆ గుంతల్లో పడి సుమారు 26 మంది దుర్మరణం పాలయ్యారని తెలిపారు. పెదకూరపాడులో విలేకరి పరమేశ్వర రావుపై ఇసుక మాఫియా దాడిని తెలియచేశారు. పవన్ కళ్యాణ్ స్పందిస్తూ పర్యావరణం అనేది పట్టించుకోని పాలన నడుస్తోంది. పర్యావరణాన్ని చెరబట్టి ఇసుకను దోచేస్తున్నారు. ఈ అక్రమాలకు అధికార యంత్రాంగం అడ్డు చెప్పకుండా మిన్నకుండి పోతుంది. ఇలా మౌనంగా ఉంటే అధికారులు కూడా ఇందుకు సంబంధించిన కేసుల్లో బాధ్యులవుతారు. ఇసుక, మద్యం, గనుల్లోని అక్రమార్జనతోనే వైసీపీ ఎన్నికలకు వెళ్లబోతోంది. జిల్లాలవారీగా ఉన్న ఇసుక రీచులు, అక్రమ రీచులు, దోపిడీదారుల వివరాలను సేకరించి నివేదిక సిద్ధం చేయండి. పాలకుల దోపిడీని ప్రజల ముందుంచాలి. అక్రమాలను వెలుగులోకి తెస్తున్నవారిపై దాడి చేయడాన్ని ప్రతి ఒక్కరూ ఖండించాలి.



# మీ సేవలకు సెల్యూట్

● వాలంటీర్లు నా సైన్యం..పేదలకు సేవ చేసే వారు వాలంటీర్లే ● నా సైన్యం 2.60 లక్షల మంది వాలంటీర్లే ● మన సచివాలయ వ్యవస్థ తులసి మొక్క ● వాలంటీర్లు రేపు కాబోయే లీడర్లు ● యుద్ధానికి సిద్ధమా అని వాలంటీర్లను ప్రశ్నించిన సీఎం ● చంద్రబాబు పాలన విష వృక్షం..మన పాలన కల్పవక్షం ● బాబుకు ఓటు వేస్తే ఏం జరుగుతుందో ప్రతి ఇంటికి వెళ్లి చెప్పాలి ● ఏపీ సీఎం జగన్



గుంటూరు, సూర్య ప్రధాన ప్రతినిధి : గత టీడీపీ ప్రభుత్వంలో జన్మభూమి కమిటీలతో దోచుకున్నారని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్రెడ్డి మండిపడ్డారు. జన్మభూమి కమిటీ, సచివాలయ వ్యవస్థ మధ్య చాలా తేడా ఉందని, పేదలకు సేవ చేయడానికి మన వ్యవస్థలు పుట్టాయన్నారు. గుంటూరు జిల్లా ఫిరంగిపురంలో వాలంటీర్ల అభినందన సభలో మాట్లాడుతూ మన వ్యవస్థల ద్వారా ప్రతీ గ్రామంలో స్కూళ్లు, ఆసుపత్రులు మారాయని పేర్కొన్నారు. ఇంటింటి ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని సురక్ష ప్రవేశపెట్టాం. గత ప్రభుత్వంలో ప్రతీ పథకానికి లంచం ఇవ్వాలిందే. గత ప్రతీ పనికి కార్యాలయా చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఉండేది. వాలంటీర్లు సూర్యుడు ఉదయించక ముందే ఇంటి తలుపు తట్టి పెన్షన్ అందిస్తున్నారు. కులం,మతం , ప్రాంతం చూడకుండా అర్హతే ప్రామాణికంగా ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయి, చంద్రబాబు పాలనలో 39 లక్షల మందికి మాత్రమే పెన్షన్ వచ్చేది. గడప గడపకు వెళ్లి పెన్షన్ ఇస్తున్న వ్యవస్థ ఎక్కడా లేదని సీఎం చెప్పారు.

**వాలంటీర్లు నా సైన్యం** : పేదలకు సేవ చేసే వాలంటీర్లే..రేపు కాబోయే లీడర్లు. చంద్రబాబు జన్మభూమి కమిటీలు గంజాయి మొక్క. మన సచివాలయ వ్యవస్థ తులసి మొక్క. గతంలో జన్మభూమి కమిటీల అరాచకాల వల్ల జనం నష్టపోయారు. చంద్రబాబు పాలన విషవృక్షం, మన పాలన కల్పవృక్షం. నా పాలనకు మీరంతా బ్రాండ్ అంబాసిడర్లు వాలంటీర్ల సేవలకు గర్విస్తూ సెల్యూట్ చేస్తున్నా. ఇవాల్టి నుంచి వారంపాటు వాలంటీర్లకు వందనం కార్యక్రమం. పేదవాళ్లకు మంచి చేయాలన్న తపన చంద్రబాబుకు లేదు. 875 మంది వాలంటీర్లకు సేవావజ్రా అవార్డులు. 4,150 మంది సేవారత్న అవార్డులతో గౌరవం. 2,50,439 మందికి సేవామిత్ర అవార్డులతో సన్మానం. 2,55,464 మంది వాలంటీర్లకు అభివందనలతో నగదు బహుమతి. లంచాలు, వివక్ష వ్యవస్థను వాలంటీర్ల బద్దలు కొట్టారు. మీ నిజాయితీని గుర్తిస్తూ నాలుగేళ్లుగా బహుమతులు ఇస్తున్నామని జగన్ పేర్కొన్నారు.

**అర్హులందరికీ సంక్షేమ పథకాలు** : ప్రజలకు మంచి చేస్తున్న ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి అన్నారు. ప్రజల కష్టాలను చూసి మన మేనిఫెస్టో పుట్టిందని, చంద్రబాబు మేనిఫెస్టో హైదరాబాద్లో పుట్టిందన్నారు. వివక్షకు చోటు లేకుండా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నామని చెప్పారు.. చంద్రబాబు వేరే రాష్ట్రాల్లోని హామీలను కిచిడీ చేసి మేనిఫెస్టో అంటాడు. బాబు హామీలకు రూ. లక్షా 26 వేల 140 కోట్లు అవుతుంది. ఎలాగో ఇచ్చేది లేదు కాబట్టి బాబు ఏదేదో చెప్తాడు. ప్రజలను మోసం చేయడానికే చంద్రబాబు సాధ్యం కానీ హామీలు ఇస్తున్నారని సీఎం జగన్ మండిపడ్డారు. చంద్రబాబు కాలుకదపకుండా హైదరాబాద్ ఇంట్లో కూర్చుంటారు. వేరే రాష్ట్రాల్లో గెలిచిన పార్టీల హామీలు సేకరిస్తారు. ఆ హామీలన్నీ కిచిడీలు చేసి కొత్త మేనిఫెస్టో అంటారు. ఆ హామీలు అమలు చేసే పరిస్థితి కూడా రాష్ట్రానికి ఉండదు. ఎలాగో చేసేది మోసమే కాబట్టి హామీలు ఇచ్చేస్తున్నారు. నా 8 పథకాలకు రూ.52,700 కోట్లు కావాలి. నేను ఇస్తున్న ఈ స్కీమ్లను టచ్చేసే ధైర్యం ఎవ్వరికీ లేదు. బాబు 6 హామీలు జత చేస్తే లక్షా 26 వేల కోట్లు కావాలి. నేను చాలా కష్టపడితే ఏడాదికి 70 వేల కోట్లు ఇస్తున్నా. మరి చంద్రబాబు ఏటా లక్షా 26వేల కోట్లు ఇవ్వగలరా. చంద్రబాబు ఇస్తున్న హామీలను నమ్మకండి. ఎన్నికలయ్యాక చంద్రబాబు మేనిఫెస్టోని చెత్తబుట్టలో పడేస్తారు. ఈ నిజాలన్నీ వాలంటీర్లు ఇంటింటికీ చెప్పాలి.మోస పోకుండా వాలంటీర్లే అవగాహన కల్పించాలని సీఎం పిలుపునిచ్చారు.

**మన సైన్యం సిద్ధం కావాలి** : చంద్రబాబు కూటమిని ఎదుర్కొనేందుకు మన సైన్యం సిద్ధం కావాలని ముఖ్యమంత్రి వై. ఎస్ జగన్మోహన్రెడ్డి పిలుపునిచ్చారు. చంద్రబాబు కుట్రలను ప్రజలకు తెలియజేయాలని, అబద్ధాల యోధులను మట్టి కరిపించాలన్నారు. వాలంటీర్లు నా సైన్యం. మన యువ సైన్యం రాబోయే రెండు నెలలు యుద్ధానికి సిద్ధం కావాలి. మన స్టార్ క్యాంపెయినర్లు అవ్వా, తాతలు, రైతులు. గతంలో చంద్రబాబు ఇచ్చిన ఒక్క హామీని కూడా నెరవేర్చలేదన్నారు. మన ప్రభుత్వం చేసిన మంచిని ప్రతి ఇంటికి వెళ్లి వివరించాలని, మన చొక్కా చేతులు మడత పెట్టాల్సిన సమయం వచ్చేసిందన్నారు. చంద్రబాబు వస్తే చంద్రముఖీలు వస్తాయని ప్రతి ఇంటికి వెళ్లి చెప్పండి. ఎల్లో మీడియా అసత్య ప్రచారాల మీద యుద్ధానికి సిద్ధమే. 58 నెలల పాలనలో వ్యవస్థలో మార్పు వచ్చిందంటే వాలంటీర్లే కారణం. ఒక్క జగన్ ఒక్క వైపు, మరో వైపు దుష్టచతుష్టయం ఉంది. మంచి చేశాం కాబట్టే ప్రజల్లోకి వెళ్తున్నాం. మన పాలనలో పేదలకు సొంతింటి కల సాకారం చేశాం. వాలంటీర్ల వ్యవస్థ అంటే చంద్రబాబుకు కడుపు మంట. చంద్రబాబుకు ఓటు వేయడం అంటే ఐదేళ్ల కింద వదిలించుకున్న చంద్రముఖిని మళ్లీ ఇంటికి పిలిపించుకోవడమేనని ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి పేర్కొన్నారు.

**2.60 లక్షల మంది వాలంటీర్లే సైన్యం** : రాష్ట్రంలోని 2.60 లక్షల మంది వాలంటీర్లే తన సైన్యం అని ఏపీ జగన్ అన్నారు. చంద్రబాబు జన్మభూమి కమిటీలు గంజాయి మొక్కలైతే మన సచివాలయ వ్యవస్థ తులసి మొక్క అని చెప్పారు. మన పథకాలకు వాలంటీర్లే బ్రాండ్ అంబాసిడర్లు అని అన్నారు. పేదలకు సేవ చేయడానికే మన వ్యవస్థలు పుట్టుకొచ్చాయని జగన్ చెప్పారు. మన వ్యవస్థల ద్వారా ప్రతి గ్రామంలో ఆసుపత్రులు, స్కూళ్ల రూపురేఖలు మారిపోయాయని అన్నారు. అక్కాచెల్లెమ్మలు, అవ్వాతాతలు, రైతులకు వాలంటీర్ల వ్యవస్థ తోడుగా ఉందని చెప్పారు. సూర్యుడు ఉదయించక ముందే ఇంటి తలుపు తట్టి వాలంటీర్లు పెన్షన్లను అందిస్తున్నారని కొనియాడారు.

# జగన్ ప్రభుత్వంపై చర్యలు తీసుకోవాలి

**ఏఐసీసీ ఏపీ ఇంచార్జ్ మాణిక్యం ఠాగూర్**



విజయవాడ, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలో పెద్ద స్థాయిలో అక్రమమైనింగ్ జరుగుతుందని కేంద్రమే నివేదిక ఇచ్చినా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో ప్రధాని నరేంద్ర మోడీ రాష్ట్ర ప్రజలకు సమాధానం చెప్పాలని పార్లమెంట్ సభ్యులు , ఏపీసీసీ ఆంధ్ర ప్రదేశ్ బాధ్యులు మాణిక్యం ఠాగూర్ అన్నారు. గురువారం విజయవాడ లోని ఆంధ్ర రత్న భవన్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వందల కోట్లు లెక్కల్లో చూపని డబ్బు అక్రమ మైనింగ్ లో చేతులు మారుతున్నాయని అన్నారు. జగన్ తప్పులు చేస్తూ రాష్ట్రాన్ని లూటీ చేస్తున్నా ప్రభుత్వం చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. జగన్ ప్రభుత్వం 16 సార్లు లోక్ సభ, రాజ్యసభలో మద్దతు పలికారన్నారు. పలు కీలక బిల్లులు ఆమోదం పొందడానికి మోడీ ప్రభుత్వానికి మద్దతు పలికారని ఠాగూర్ విమర్శించారు. రాష్ట్ర ప్రయోజనాలు దృష్టిలో పెట్టుకోకుండా మోడీ ప్రభుత్వానికి బైండోవర్ అయ్యారని ఆరోపించారు. విశాఖలో మూడవ మండల జోన్ ప్రెసిడెంట్ల బూత్ స్థాయి సమావేశాలు మూడు రోజులుగా జరుగుతున్నాయని అన్నారు. ఈ సమావేశంలో ఆయనతో పాటు పీ.సీ.సీ. మాజీ అధ్యక్షులు సి.డబ్ల్యూ.సి. మెంబర్ గిడుగు రుద్దరాజు కొప్పుల రాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మస్తాన్ వలి, సుంకర పద్మశ్రీ, రాకేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**బిజెపి ప్రభుత్వం అన్ని రంగాలలో విఫలం : ఎస్సీ,ఎస్టీ, ఓబీసీ,మైనారిటీ సమన్వయకర్త కొప్పుల రాజు**

ఛత్తీస్ ఘడ్ అంబాపురంలో కాంగ్రెస్ పార్టీ ఒక చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందని అందుకోసం చట్టాన్ని తీసుకొస్తామని ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనారిటీ సమన్వయకర్త కొప్పుల రాజు అన్నారు. ఇండియా కూటమి ప్రభుత్వం రాగానే లీగల్ గారంటీ అమలు చేస్తామని మద్దతు ధర ఉండేలా చట్టం తీసుకొస్తామని కొప్పుల రాజు అన్నారు. విజయవాడ ఆంధ్ర రత్న భవన్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నరేంద్ర మోడీ ఇప్పుడు ఏదైతే నిరాకరిస్తున్నాడో దానిని అమలు చేస్తామని 2014 ఎన్నికల ముందు దేశ రైతాంగానికి హామీ ఇచ్చారని కొప్పుల రాజు అన్నారు. నిత్యావసర ధరలు మండుతున్నాయని, చరిత్రలో ఎన్నడూ లేనంత గరిష్ట స్థాయిలో నిరుద్యోగం పెరిగిపోయిందన్నారు. బిజెపి, నరేంద్ర మోడీ పదేపదే ఇచ్చిన హామీని నెరవేర్చకుండా మోసం చేశారనరు. ప్రభుత్వం చేసుకున్న ఈ తప్పులు, వైఫల్యాలు మీడియాలో ఎక్కడ హైలెట్ కాకుండా మెజరిటి మీడియాను గుప్పెట్లో పెట్టుకుందన్నారు. కొన్ని మీడియా సంస్థలు, వ్యక్తులు జర్నలిస్టులు, స్వతంత్రంగా ప్రజాస్వామ్య పద్ధతుల్లో ప్రశ్నిస్తుంటే వారిని ఇబ్బందులకు వేధింపులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. అయితే ఇది ముగింపు దశకు చేరిందని, మరి కొన్ని నెలల్లోనే మోడీ ప్రభుత్వానికి ప్రజలు చరమగీతం పాడుతారన్నారని, కౌంట్ డౌన్ ఇప్పటికే మొదలైందని కొప్పుల రాజు తెలిపారు. ఆయనతోపాటు ఏఐసీసీ జనరల్ సెక్రటరీ మెయప్పన్, వర్కింగ్ ప్రెసిడెంట్ మస్తాన్ వలి పాల్గొన్నారు.

# ఇన్నాళ్లు గుడ్డి గుర్రానికి పళ్లు తోమారా?

● మీ చేతకాని తనానికి ఉమ్మడి రాజధాని అడుగుతున్నారా? ● సీఎం జగన్ మోహన్ రెడ్డిపై షర్మిల ఫైర్ ● ఐదేళ్లు అధికారాన్ని ఇస్తే విభజన హామీలు ఒక్కటి కూడా అమలు కాలేదు ● రాష్ట్రాన్ని అప్పులాంధ్రప్రదేశ్గా మార్చేశారు ● మూడు రాజధానుల పేరుతో జగనన్న మూడు ముక్కలాట ఆడారు ● ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల



అమరావతి, సూర్య ప్రత్యేక ప్రతినిధి : వైసీపీ ప్రభుత్వం, సీఎం జగన్ మోహన్ రెడ్డిపై ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల మరోసారి మండిపడ్డారు. ఉమ్మడి రాజధాని హైదరాబాద్ మరో రెండేళ్లు కావాలని అడుగుతున్నారని ఆమె మండిపడ్డారు. ఇన్నాళ్లు మీరు గుడ్డి గుర్రాలకు పళ్లు తోమారా? అని ప్రశ్నించారు. మీ చేతకాని తనానికి ఉమ్మడి రాజధాని అడుగుతున్నారా? అని నిలదీశారు. ప్రజలు మీకు ఐదేళ్లు అధికారాన్ని అందిస్తే విభజన హామీల్లో ఒక్కటంటే ఒక్క హామీ కూడా అమలు కాలేదని దుయ్యబట్టారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా రాలేదని, ప్రత్యేక ప్యాకేజీలు లేవని, పోలవరం ప్రాజెక్ట్ పూర్తి కాలేదని, కనీసం జలయజ్ఞం పెండింగ్ ప్రాజెక్టులకు కూడా దిక్కులేదని షర్మిల అన్నారు. కొత్త పరిశ్రమలు రాష్ట్రానికి రాలేదని, ఉన్నవి కూడా ఉంటాయో, లేదో కూడా తెలియని పరిస్థితి ఉందని చెప్పారు. రూ. 8 లక్షల కోట్ల అప్పులు చేసి రాష్ట్రాన్ని అప్పులాంధ్రప్రదేశ్ గా మార్చారని విమర్శించారు. రాష్ట్రంలో ఎలాంటి అభివృద్ధి లేదన్నారు. ప్రధాని నరేంద్ర మోడీకి మోకరిల్లి రాష్ట్ర ప్రయోజనాలను వైసీపీ ప్రభుత్వం తాకట్టు పెట్టిందని షర్మిల విమర్శించారు. విభజన హామీలపై ఏనాడూ నోరు విప్పలేదని దుయ్యబట్టారు. ఏపీ రాజధాని ఏదని అడిగితే పదేళ్ల తర్వాత కూడా హైదరాబాద్ వైపే చూపించే దుస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. అమరావతి పేరుతో చంద్రబాబు త్రీడీ గ్రాఫిక్స్ చూపిస్తే మూడు రాజధానులంటూ జగనన్న మూడు ముక్కలాట ఆడారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రోజుకో వేషం, పూటకో మాట మాట్లాడే వైసీపీ నేతల వైఫల్యాలను కప్పిపుచ్చుకునే కుట్రలో భాగంగానే ఉమ్మడి రాజధాని అంశాన్ని తెరపైకి తెస్తున్నారని మండిపడ్డారు. వైసీపీ ఓటమి ఖాయమని తేలిపోయిందని,. అందుకే ప్రజలను తికమక పెట్టే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్ర రాజధానిపై, రాష్ట్ర అభివృద్ధిపై వైసీపీ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని అన్నారు.

# ఏపీలో నిరంకుశ పాలన

**ఏపీ బీజేపీ అధ్యక్షురాలు పురందేశ్వరి**



నెల్లూరు, సూర్య బ్యూరో ప్రతినిధి : క్షేత్ర స్థాయిలో పార్టీని బలోపేతం చేసి ఎన్నికలకు సిద్ధంగా ఉన్నామని ఏపీ బీజేపీ అధ్యక్షురాలు పురందేశ్వరి తెలిపారు. పొత్తుల విషయంలో పైస్థాయిలో నిర్ణయం ఉంటుందన్నారు. రాష్ట్రంలో నిరంకుశ, అవినీతి పాలన రాజ్యమేలుతోందని విమర్శించారు. నెల్లూరులో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. రాష్ట్రంలో అన్ని రకాల మాఫియాలు కొనసాగుతున్నాయి. ఇసుక అక్రమాలపై కోర్టు కూడా నిర్ణయం తీసుకోబోతోంది. గ్రామాల అభివృద్ధిలో ప్రభుత్వం పూర్తిగా విఫమైంది. అభివృద్ధి కుంటుపడింది. కేంద్రం నుంచి నిధులు వస్తున్నా దుర్వినియోగం చేశారు. తిరుపతిలో 35వేల దొంగ ఓట్లు నమోదు చేయించారు. మద్యం, ఇసుక మైనింగ్పై బీజేపీ పోరాటం కొనసాగుతుంది. పేదలకు ఇచ్చే ఇళ్ల విషయంలోనూ మోసం చేశారు. నిర్మాణం జరిగినా లబ్ధిదారులకు తాళాలు ఇవ్వడం లేదు. పనికిరాని పట్టాలను లబ్ధిదారులు చించేస్తున్నారు. కేంద్రం బటన్ నొక్కితే రైతులకు చేరుతుంది. రాష్ట్ర ప్రభుత్వం బటన్ నొక్కితే లబ్ధిదారులకు అందడం లేదు. ఈ విషయాలన్నీ గమనించి ప్రజలు ఎన్నికల్లో ఓట్లు వేయాలని పురందేశ్వరి సూచించారు.

# జగన్ ఒక కటింగ్ మాస్టర్

● చట్టాన్ని ఉల్లంఘిస్తే ఎవరికైనా శిక్ష తప్పదు ● దొంగ ఓట్లతో గెలవాలని వైసీపీ యత్నం ● సజ్జల ఇచ్చేవన్నీ పనికిమాలిన సలహాలు.. జగన్ ఒక 420 ● విజయనగరం జిల్లా రాజాం శంఖారావం బహిరంగ సభలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్



రాజాం నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి : దొంగ ఓట్లతో వచ్చే ఎన్నికల్లో విజయం సాధించాలని వైసీపీ చూస్తోందని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ ఆరోపించారు. స్వయంగా సీఎం సలహాదారే దొంగ ఓట్లు వేసేందుకు సిద్ధమైన పరిస్థితి నెలకొందన్నారు. విజయనగరం జిల్లా రాజాంలో నిర్వహించిన శంఖారావం బహిరంగసభలో ఆయన మాట్లాడారు. వైసీపీ ప్రభుత్వ తీరుపై విమర్శలు గుప్పించారు. ఉద్యమాల పోరాటాల గడ్డ ఉత్తరాంధ్ర. ఎన్ని కేసులు పెట్టినా భయపడని కార్యకర్తలకు నా వందనం. తిరుపతి ఉప ఎన్నికలో వైసీపీ గెలుపునకు కారణం దొంగ ఓట్లే. వాటిని నమోదు చేస్తున్న వారిపై చర్యలు తప్పవని ఆనాడే చెప్పా. ఏకంగా డీఎస్పీ, సీఐ, ఎస్ఐలు సస్పెండ్ అయ్యారు. రేపో మాపో విచారణ నివేదిక బయటకొస్తుంది. వారంతా ఇక జైలుకే. చట్టాన్ని ఉల్లంఘిస్తే ఎవరికైనా శిక్ష తప్పదని లోకేశ్ హెచ్చరించారు.

**జగన్ ఒక కటింగ్ మాస్టర్** : ఏపీ ముఖ్యమంత్రి జగన్ ఒక కటింగ్ మాస్టర్ అని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ విమర్శించారు. ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి ఇచ్చే సలహాలన్నీ పనికిమాలిన సలహాలేనని అన్నారు. సజ్జలకు రెండు చోట్ల ఓట్లు ఉన్నాయని దుయ్యబట్టారు. సీఎం సలహాదారుడే దొంగ ఓట్లు వేసేందుకు సిద్ధమైన పరిస్థితి రాష్ట్రంలో నెలకొందని ఎద్దేవా చేశారు. తిరుపతి ఉప ఎన్నికలో వైసీపీ గెలుపుకు దొంగ ఓట్లే కారణమని లోకేశ్ అన్నారు. దొంగ ఓట్లు నమోదు చేస్తున్న వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అధికారులు నీతి, నిజాయతీతో పని చేయాలని చెప్పారు. తన రెడ్ బుక్లో ఎక్కాలని అధికారులు ఎందుకు అనుకుంటున్నారని ప్రశ్నించారు. జగన్ ఒక 420 అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. జగన్ పై 420 కేసులు 28 ఉన్నాయని చెప్పారు. తనకు క్లాస్ మేట్స్ ఉంటే జగన్ కు జైల్ మేట్స్ ఉన్నారని ఎద్దేవా చేశారు. దేశంలోనే చెత్త కేబినెట్ అని జగన్ కేబినెట్ కు అవార్డు వచ్చిందని అన్నారు. ఏపీ మంత్రులను అర్ధరాత్రి లేపి అడిగితే వారి శాఖలు ఏమిటో కూడా వారు చెప్పలేరని సెటైర్ వేశారు. వచ్చే ఎన్నికల్లో దొంగ ఓట్లతో గెలవాలని వైసీపీ అనుకుంటోందని అన్నారు.

**ఆ పెన్నులో ఇంకంతా అవినీతి సంతకాలకే** : మంత్రి బొత్స సత్యనారాయణ పెన్నుల్లోని ఇంకంతా అవినీతి సంతకాలకే సరిపోతుందని తెలుగుదేశం జాతీయ ప్రధాన కార్యదర్శి, యువనేత నారా లోకేష్ ఆరోపించారు. గురువారం చీపురపల్లిలో శంఖారావం సభ నిర్వహించారు. ఈ సభలో వైసీపీ ప్రభుత్వం, సీఎం జగన్పై లోకేష్ తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ ఓ 420. ఆయన సలహాదారులు 840 అని ఎద్దేవా చేశారు. అధికారం ఉందని ఏకపక్షంగా వ్యవహరించిన వైసీపీ నేతలు, అధికారుల పేర్లను రెడ్ బుక్ లోకి చేర్చుతానని వార్నింగ్ ఇచ్చారు. జగనే అసమర్థుడంటే ఆయన మంత్రివర్గమంతా చెత్తగాళ్లేనని ఆరోపించారు.

# ఓట్లలో అవకతవకలకు పాల్పడుతున్నారు

**చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి**



శ్రీ సత్యసాయి జిల్లా, సూర్య బ్యూరో ప్రతినిధి : వైసీపీ నేతలు భారీగా ఓట్ల అవకతవకలకు పాల్పడుతున్నారని టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి అన్నారు. గురువారం నిజం గెలవాలి యాత్ర సత్యసాయి జిల్లాలోని మడకశిర నియోజకవర్గంలో కొనసాగుతోంది. ఆమెకు పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. మడకశిర సెంటర్లో సంఘీభావం తెలిపేందుకు వచ్చిన కార్యకర్తలతో ముచ్చటించారు. మడకశిర నియోజకవర్గం, గుడిబండ మండలం, దిన్నెహట్టి గ్రామంలో పార్టీ కార్యకర్త జి. ముత్తప్ప కుటుంబాన్ని భువనేశ్వరి పరామర్శించారు. ముత్తప్ప కుటుంబ సభ్యులను ఓదార్చి, ధైర్యం చెప్పారు. బాధిత కుటుంబ సభ్యులకు రూ.3లక్షలు చెక్కు అందజేశారు. ఈ సందర్భంగా భువనేశ్వరి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు సృష్టించినా టీడీపీ అధికారంలోకి రావడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు. ఓట్ల జాబితాలో అవకతవకలు పెద్ద ఎత్తున జరుగుతున్నాయన్నారు. టీడీపీ కార్యకర్తలు, అభిమానుల ఓట్లను వైసీపీ నేతలు తొలగిస్తున్నారని మండిపడ్డారు. వచ్చే ఎన్నికల కురుక్షేత్రంలో ఓటే మన ఆయుధమని చెప్పారు. ఈ ఐదేళ్లలో ప్రజలు అనేక కష్టాలు ఎదుర్కొన్నారని, కనీసం మౌలిక వసతులు కూడా అందడం లేదని అన్నారు. ప్రజలు సంతోషంగా ఉండాలంటే రాబోయే ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి రావాలని చెప్పారు. రాష్ట్ర ప్రజలు ఓటు అనే ఆయుధం తో ప్రజావ్యతిరేక ప్రభుత్వాన్ని ఓడించాలని నారా భువనేశ్వరి అన్నారు.



# అధికారుల బాధ్యతారాహిత్యం వల్లే డయేరియా



గుంటూరు, సూర్య బ్యూరో ప్రతినిధి : ప్రభుత్వం, అధికారుల బాధ్యతారాహిత్యం వల్లే గుంటూరులో వందలమంది డయేరియా బాధితులు అయ్యారని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు విమర్శించారు. గుంటూరులోని డయేరియా ప్రభావిత ప్రాంతాల్లో గురువారం సీపీఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సీహెచ్ బాబూరావు, జిల్లా, నగర కార్యదర్శులు పాశం రామారావు, కె నళినీకాంత్ బృందం పర్యటించింది. అనంతరం బ్రాడీపేట సిపిఎం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు మాట్లాడుతూ 2018లో కలుషిత మంచినీటి వల్ల 24 మంది చనిపోయినా అధికారులు ఎలాంటి గుణపాఠం నేర్వలేదని అందుకే మళ్ళీ అలాంటి ఘటన పునరావృతం అయిందని అన్నారు. ఈ ఘటనకు కారకులైన అధికారులపై సత్వరమే చర్యలు చేపట్టాలని కోరారు. మరణించిన యువతి కుటుంబానికి ఐదు లక్షల రూపాయల చెక్కు అందించి చేతులు దులువుకునే ప్రయత్నం ప్రభుత్వం చేసిందని విమర్శించారు. వెంటనే ఆ కుటుంబానికి రూ.25 లక్షల పరిహారం తక్షణమే అందజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బాధితులందరికీ వైద్య చికిత్స అందించడంతో పాటు, వారు కోలుకునే వరకు ఉచితంగా మందులను ఇవ్వాలని, 25 వేల రూపాయలు ఆర్థిక సాయం చేయాలని వి శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్ బాబురావు మాట్లాడుతూ రాష్ట్రంలో మద్యాన్ని ఏరులై పారిస్తున్న ప్రభుత్వం స్వచ్ఛమైన మంచి నీళ్లు ఇవ్వకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. అమృత పథకంలో 24 గంటలు మంచినీళ్లు ఇస్తామని చెప్పిన ప్రభుత్వాలు ప్రస్తుతం కలుషిత నీటిని సరఫరా చేస్తున్నాయన్నారు.

POONAWALLA FINCORP

**పూనవల్ల ఫిన్కార్ప్ లిమిటెడ్**

నమోదిత కార్యాలయం: 201 మరియు 202, 2వ అంతస్తు, ఏపి 81, కొరెగాం పార్క్ అనెక్స్, ముంఢ్వా, పూనె - 411036, మహరాష్ట్ర

అనుబంధం IV [రూల్ 8(1)] చూడండి) (స్థిరమైన ఆస్తి కోసం) స్వాధీనం ప్రకటన

అయితే, కింద సంతకం చేసిన వ్యక్తి ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 కింద పేర్కొన్న కార్పొరేట్/రిజిస్టర్ ఆఫీస్లో పూనవల్ల ఫిన్కార్ప్ లిమిటెడ్ (గతంలో మాగ్మా ఫిన్కార్ప్ లిమిటెడ్ అని పిలుస్తారు) యొక్క అధీకృత అధికారి. చట్టం") మరియు పేర్కొన్న చట్టంలోని సెక్షన్ 13 (2) కింద అందించబడిన అధికారాలను అమలు చేయడంలో భద్రతా ఆసక్తి (అమలు) రూల్స్ 2002లోని రూల్ 3తో చదవబడుతుంది, నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించాలని దిగువ రుణగ్రహీతలకు పిలుపునిస్తూ దిగువ తేదీతో డిమాండ్ నోటీసును జారీ చేసింది.

రుణగ్రహీతలు ఆ మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైతే, సెక్షన్ 13 (4) కింద అతనికి/ఆమెకు అందించబడిన అధికారాల ప్రకారం దిగువ సంతకం చేసిన వ్యక్తి ఇక్కడ వివరించిన ఆస్తిని స్వాధీనం చేసుకున్నట్లు రుణగ్రహీతలకు మరియు సాధారణంగా ప్రజలకు నోటీసు ఇవ్వబడింది. ఈ **15 ఫిబ్రవరి 2024**న సెక్యూరిటీ ఇంట్రెస్ట్ ఎన్ఫోర్స్మెంట్ రూల్స్ 2002లోని పేర్కొన్న రూల్ 8తో చట్టం చదవబడింది. ముఖ్యంగా రుణగ్రహీతలు మరియు సాధారణంగా ప్రజలు ఆస్తితో వ్యవహరించవద్దని హెచ్చరిస్తున్నారు మరియు ఆస్తికి సంబంధించిన ఏవైనా లావాదేవీలు లోబడి ఉంటాయి పూనావాలా ఫిన్కార్ప్ లిమిటెడ్ (గతంలో మాగ్మా ఫిన్కార్ప్ లిమిటెడ్గా పిలువబడేది) యొక్క మొత్తం మరియు వడ్డీకి.

సురక్షితమైన ఆస్తులను రీడీమ్ చేయడానికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలపై రుణగ్రహీత దృష్టిని ఆహ్వానించారు. స్వాధీనం చేసుకున్న ఆస్తి వివరాలు ఇక్కడ ఉన్నాయి:

| రుణగ్రహీత పేరు | ఆస్తి యొక్క వివరణ | స్వాధీనం చేసుకున్న తేది | చట్టబద్ధమైన డిమాండ్ నోటీసు తేది | డిమాండ్ నోటీసు మొత్తం (రూ॥లు) |
|---|---|---|---|---|
| 1. భాస్యం స్లీవ రాజు 2. భాస్యం లీలారాణి | గుంటూర్ జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్ - జిల్లా, నరసరావుపేట సబ్ డిస్ట్రిక్ట్, నరసరావుపేట మండల్, రావిపాడు గ్రామం, రావిపాడు గ్రామ పంచాయితీ ప్రాంతం, రావిపాడు గ్రామ కంటం, పిన్ 522603 డి. నం 89/బి, 118.59 చదరపు గజాల పరిధిలో ఉంది. 93.158 చదరపుకు సమానం. RCC స్లాబ్ (450 sft యొక్క పునాది (ప్రాంతం) మరియు ఇప్పటికే ఉన్న అన్ని నిర్మాణాలతో ACC షీట్ షెడ్ తూర్పు ద్వారా సరిహద్దులుగా ఉంది: మల్లావరపు సొరయ్య 61.6 అడుగుల ఆస్తి, పడమర: 4.1/2 అడుగుల, వెడల్పు రహదారి, విక్రేతలు, 65.0 అడుగులు, ఉత్తరాన : హై-వేస్ రోడ్, 17.0 అడుగులు, దక్షిణ: విక్రేత యొక్క మిగిలిన ఆస్తి, 16.9 అడుగులు. | 15.02.2024 | 08.08.2023 | Loan No. HM/0219/ H/15/000050 రూ. 30,06,126/- (రూపాయలు ముప్పై లక్షలు ఆరు వేల వందల ఇరవై ఆరు మాత్రమే) భవిష్యత్ వడ్డీతో పాటు @ 15.80% సంవత్సరానికి w.e.f. 08.08.2023 |

స్థలం : గుంటూరు
తేది : 16.02.2024

అధీకృత అధికారి
పూనవల్ల ఫిన్కార్ప్ లిమిటెడ్
(Signature)

తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం కాలేశ్వరం ప్రాజెక్టుపై కొనసాగుతున్న రగడ రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే చర్చనీయాంశంగా మారింది. కాలేశ్వరం విషయంలో అధికార కాంగ్రెస్ ప్రభుత్వం శాసనసభ వేదికగా చేసిన ఆరోపణలు, మేడిగడ్డకు వెళ్లి మరీ మేడిగడ్డ ప్రాజెక్టు పిల్లర్లు కుంగిన ప్రాంతాన్ని పరిశీలించి కెసిఆర్ అవినీతిని ఎండగట్టిన తీరుపై భిన్నాభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.ఈ పరిస్థితులు ఇలా ఉన్నప్పటికీ తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో సిబిఐ దర్యాప్తును ఎందుకు కోరడం లేదన్నది ఇప్పుడు చర్చకు కారణంగా మారింది.





# వివాదాల పుట్ట మేడిగడ్డ




కాళేశ్వరం 5 కహానీ

■ నిర్మాణ సంస్థ యు -టర్న్ ■ సాగునీటి శాఖ, గుత్తేదారుల దోబూచులాట ■ త్రిశంకు స్వర్గంలో కాలేశ్వరం ■ మేడిగడ్డ పై కింకర్తవ్యం? ■ మరమ్మతులా... ? పునర్నిర్మాణమా? ■ ఎటూ తేల్చుకోలేని రేవంత్ రెడ్డి సర్కారు ■ ఈ నాన్చివేత ఇంకెన్నాళ్లు? ■ రూ.3,348.24 కోట్ల చెల్లింపులు సైతం పూర్తి ■ కాఫర్ డ్యామ్ నిర్మాణం అనివార్యమా? ■ మరో 55.75 కోట్లపై నోరు మెదపని ఇరిగేషన్ శాఖ ■ సమన్వయ లోపం "సాగునీటి"కి శాపం ■ సిబిఐ విచారణ పై సైతం వీడని సందిగ్ధత

**కాలేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ బ్యారేజ్ వద్ద సాంకేతిక లోపాలు ఏర్పడి మూడు నెలలు గడిచినప్పటికీ ఇంకా ప్రాజెక్టు భవితవ్యం పై నీలి నీడలు కమ్ముకున్నాయి. కృంగిన చోట మరమ్మతులకు అవకాశం లేదనే రీతిలో రాష్ట్ర ప్రభుత్వం సంకేతాలు ఇస్తోంది. అయితే ప్రతిపక్షం మాత్రం తక్షణ మరమ్మతులకు అవకాశం ఉందని అసెంబ్లీ వేదికగా ప్రకటించింది. అయితే మరమ్మతులు పెట్టడం లేదా పునర్నిర్మాణమో వంటి అంశాలపై తుది నిర్ణయానికి రావడంలో సర్కారు మీనమేషాలు లెక్కిస్తోంది. తమ అంచనాల ప్రకారం అసలు బ్యారేజ్ మొత్తం నిర్వీర్యం అయ్యే పరిస్థితులు ఉన్నాయని ప్రభుత్వం విశ్లేషించింది. ఈ పరిణామాల నేపథ్యంలో ప్రస్తుతానికి మేడిగడ్డ బ్యారేజీ పూర్తిగా అచేతనంగా తయారైంది. అక్కడ నీటిని నిల్వ చేసే పరిస్థితులు కూడా లేకుండా పోయాయి. రాష్ట్ర ప్రభుత్వం దీనికి సంబంధించి యధాతథ స్థితిని కొనసాగిస్తూ విధానపరమైన నిర్ణయాన్ని తీసుకోవడంలో వెనకంజ వేయడమే దీనికి ప్రధాన కారణంగా భావిస్తున్నారు.**





కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో గతంలో కోర్టులో ఒక పిటీషనర్ దాఖలు చేసిన కేసులో విచారణ జరిపిన క్రమంలో సిబిఐ కౌంటర్ దాఖలు చేసింది. పిటిషనర్ కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిపై సిబిఐ అధికారులకు ఫిర్యాదు చేసినా దర్యాప్తు చేయడం లేదని కోర్టును ఆశ్రయించడంతో కోర్టు సిబిఐ అధికారులను వివరణ కోరింది.దీంతో సిబిఐ అధికారులు రాష్ట్ర ప్రభుత్వం నుంచి తమకు ఎటువంటి ఫిర్యాదు అందలేదని, రాష్ట్ర ప్రభుత్వం ఫిర్యాదు చేస్తే, తమకు కావలసిన వనరులను సమకూరిస్తే తమకు దర్యాప్తు చేయడానికి ఎలాంటి ఇబ్బంది లేదని సిబిఐ పేర్కొంది. ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు కాళేశ్వరం ప్రాజెక్టు పై సిబిఐ విచారణ కోరడం లేదు అన్నది ప్రశ్నార్థకంగా మారింది.మరొక పక్క కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో సిబిఐ దర్యాప్తు చేయడానికి సిద్ధంగా ఉందని బిజెపి నేతలు పదే పదే చెబుతున్నారు. రేవంత్ రెడ్డి కావాలనే కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిని దర్యాప్తు చేసేందుకు సీబీఐకు అప్పగించడం లేదని ఆరోపిస్తున్నారు. కెసిఆర్ కు ఒకరకంగా తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సహకారం అందిస్తున్నారని, లోక్సభ ఎన్నికల నేపథ్యంలోనే ఈ రకంగా వ్యవహరిస్తున్నారని బిజెపి నేతలు పదేపదే ఆరోపిస్తున్నారు.
అయినప్పటికీ రేవంత్ రెడ్డి కాళేశ్వరం ప్రాజెక్టు పై సిబిఐ దర్యాప్తు కోరడం లేదు. కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో అధికారంలోకి వచ్చిన నాటి నుండి సీఎం కేసీఆర్ ను, కాళేశ్వరం ప్రాజెక్టు లో జరిగిన అవినీతిని తూర్పారబడుతున్న రేవంత్ రెడ్డి తాము సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని కోరితే కేంద్ర ప్రభుత్వం అందుకు అంగీకరించలేదని, రిటైర్డ్ జడ్జితో దర్యాప్తు కి ఓకే చెప్పిందని పేర్కొన్నారు.సిబిఐ కంటే న్యాయమూర్తి సారధ్యంలో దర్యాప్తు చేస్తే పారదర్శకంగా ఉంటుందని తెలిపారు. సిబిఐ దర్యాప్తు కోరితే దర్యాప్తు సంస్థ కేంద్రం అధీనంలో ఉంటుంది కాబట్టి బిజెపి కేసీఆర్ కు గాలం వెయ్యాలని అనుకుంటున్నదని రేవంత్ రెడ్డి చెబుతున్నారు. రానున్న లోక్సభ ఎన్నికల నేపథ్యంలో కెసిఆర్ ను కాళేశ్వరం అవినీతి పేరుతో గ్రిప్ లో పెట్టుకోవడం కోసం ఎవరి ప్రయత్నాల్లో వారు ఉన్నారు. ఈ క్రమంలోనే కాళేశ్వరం ప్రాజెక్టు పై సిబిఐ దర్యాప్తుకు రేవంత్ రెడ్డి ఆసక్తి చూపించడం లేదు.

**మేడిగడ్డ లక్ష్మి బ్యారేజీ ప్రశ్నార్థకం**

ఈ ప్రాజెక్టుకు సంబంధించి ఇప్పటికే భారీ స్కాం జరిగిందని బహిరంగంగానే ముఖ్యమంత్రి చెబుతున్నారు. మరమ్మతులు చేసినా గ్యారెంటీ లేదనే అభిప్రాయం ప్రభుత్వంలో తాజా వ్యాఖ్యలను బట్టి తెలుస్తోంది.కాలేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ బ్యారేజ్ డ్యామేజీపై ప్రభుత్వం విచారణకు ఆదేశించిన విషయం తెలిసిందే. ఇప్పటికే ముఖ్యమంత్రి తదితరులు దీనికి సంబంధించి అంతర్గత విచారణ సైతం జరిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు క్షేత్రస్థాయిలోకి వెళ్లి బ్యారేజీ డ్యామేజీని పరిశీలించిన అధికారులు, మధ్యంతర నివేదికను సైతం సిద్ధం చేసినట్టు తెలుస్తోంది. మేడిగడ్డ బ్యారేజీ నిర్మాణంలో భారీ కుంభకోణం జరిగిందని,మరమ్మతులు చేసినా ప్రాజెక్టుకు గ్యారెంజీ లేదంటూ అధికారులు పేర్కొన్నట్టు తెలుస్తోంది. ఫలితంగానే ప్రభుత్వంలో సైతం పెద్ద ఎత్తున ఆందోళన నెలకొన్నట్టు చెబుతున్నారు. అసలే ఖజానా ఖాళీ అయిన నేపథ్యంలో ఎంత ముందుకు వెళ్లేందుకు ప్రభుత్వం వెనకంజ వేస్తున్నది.గత ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ బ్యారేజీ డ్యామేజీ వ్యవహారం ఇప్పుడు సర్వత్రా చర్చనీయాశంగా మారింది. కాళేశ్వరం ప్రాజెక్టులో భారీ ఎత్తున అవినీతి జరిగిందని, దానికి నిదర్శనమే మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోవటమంటూ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఆరోపించింది. కేవలం ఆరోపించటమే కాకుండా మేడిగడ్డ బ్యారేజీ డ్యామేజీపై విజిలెన్స్ విచారణకు రేవంత్ సర్కార్ ఆదేశాలు కూడా జారీ చేసింది. ప్రభుత్వ ఆదేశాల మేరకు.. రంగంలోకి దిగిన విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ డిపార్ట్ మెంట్ క్షేత్రస్థాయిలోకి వెళ్లి,డ్యామేజ్ అయిన మేడిగడ్డ బ్యారేజీని పరిశీలించి సంచలన రిపోర్ట్ సిద్ధం చేసింది.మేడిగడ్డ బ్యారేజీ నిర్మాణంలో పెద్ద ఎత్తున కుంభకోణం జరిగినట్లు విజిలెన్స్ శాఖ తేల్చింది. మేడిగడ్డ బ్యారేజీ నిర్మాణం పేరుతో రూ.3,200 కోట్ల ప్రజాధనాన్ని వృథా చేసినట్టు నివేదికలో పేర్కొన్నట్లు తెలుస్తోంది. మేడిగడ్డ బ్యారేజీలో మొత్తం 11 పిల్లర్లు డ్యామేజ్ అయినట్లు అధికారులు తేల్చినట్టు సమాచారం. బ్యారేజీకి మరమ్మతులు చేసినంత మాత్రాన మొత్తం బ్యారేజీకు గ్యారెంటీ లేదని రిపోర్టులో వెల్లడించినట్టు అధికార, పార్టీ అనధికార వర్గాలు వెల్లడించాయి. వరద ఉద్ధృతిని అంచనా వేయకుండానే మేడిగడ్డ బ్యారేజీని డిజైన్ చేశారని,ఈ బ్యారేజీ కుంగడం అకస్మాత్తుగా జరిగింది కాదని గుర్తించినట్లు సమాచారం.
మేడిగడ్డ బ్యారేజీ లోకేషన్, డిజైన్, నిర్మాణం, నాణ్యత, నిర్వహణ వరకు అంతా గందరగోళంగానే ఉందని అధికారులు తేల్చినట్టు సమాచారం. ఈ ప్రాజెక్టు నిర్మాణంలో భాగస్వాములైన ప్రతి ఒక్కరు దోషులేనని విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ మధ్యంతర నివేదికలో పేర్కొన్నట్లు తెలుస్తోంది.
ఇప్పటికే తెలంగాణలో సంచలనం సృష్టించి మేడిగడ్డ బరాజ్ వ్యవహారం కీలక మలుపు తిరిగింది. మేడిగడ్డ పునరుద్ధరణ బాధ్యతలు ఎల్ అండ్ టీ సంస్థే చూసుకుంటుందని అధికారులు చెబుతుంటే,తమకేం సంబంధం లేదని సదరు సంస్థ స్పష్టం చేస్తోంది. మేడిగడ్డ బ్యారేజీలో కుంగిన ప్రాంతాన్ని, దెబ్బతిన్న పియర్స్‌ను పునరుద్ధరించే పని తమది కాదని వెల్లడించింది. పునరుద్ధరణకు అయ్యే మొత్తాన్ని చెల్లిస్తేనే తాము పునరుద్ధరిస్తామని,అందుకోసం ఒప్పందం చేసుకోవాల్సి ఉంటుందని తేల్చిచెప్పింది.మేడిగడ్డ బరాజ్ కుంగినప్పుడు ప్రాజెక్ట్ నిర్వహణ గడువు ఇంకా ఉందని,పునరుద్ధరణకు అయ్యే ఖర్చునంతా ఎల్ అండ్ టీ సంస్థే భరిస్తుందని ప్రాజెక్టు ఇంజినీర్లు అధికారికంగా చెప్పారు. ఆ మేరకే నిర్మాణ సంస్థ కూడా ప్రకటన జారీ చేసింది.
కానీ ఇప్పుడు యూటర్న్ తీసుకుంది. గత ప్రకటనకు భిన్నంగా లేఖ రాసింది. మేడిగడ్డ బరాజ్ కుంగిన చోట పియర్స్, పునాదికి ఏం జరిగిందో తెలుసుకునేందుకు ఆ ప్రాంతంలోకి నీరు రాకుండా మళ్లించేందుకు కాఫర్ డ్యామ్ నిర్మించాల్సి ఉంది. ఆ నిర్మాణానికి రూ.55.75 కోట్లు ఖర్చవుతాయని.. ఈ మొత్తానికి ఒప్పందం చేసుకోవాలంటూ ఎల్అండ్‌టీ సంస్థ డిసెంబరు 2న కాళేశ్వరం ఎత్తిపోతల ఈఎన్సీ(రామగుండం) కి లేఖ రాయడం జరిగింది.కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో భాగంగా నిర్మించిన మేడిగడ్డ బరాజ్ ఏడో బ్లాక్ అక్టోబరు 21న కుంగిపోయింది. ఆ మరుసటిరోజు ఈఎన్సీ వెంకటేశ్వర్లు సహా సంబంధిత ఇంజినీర్లు, సెంట్రల్ డిజైన్ ఆర్గనైజేషన్ ఇంజినీర్లు, నిర్మాణ సంస్థ ప్రతినిధులు అక్కడికి వెళ్లి పరిశీలించారు. తాజా పరిస్థితులపై ఒక అంచనాకు రావడం జరిగింది. బరాజ్ ఇంకా నిర్మాణ సంస్థ నిర్వహణలోనే ఉందని, పునరుద్ధరణ పని పూర్తిగా నిర్మాణ సంస్థే చేపడుతుందని అధికారులు వెల్లడించారు. పునరుద్ధరణ పనిని తాము సొంతంగానే చేపడతామని నిర్మాణ సంస్థ జనరల్ మేనేజర్ కూడా అదే రోజు ప్రకటన విడుదల చేశారు.ఆ తర్వాత మేడిగడ్డ బరాజ్‌ను పరిశీలించడానికి కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖ డ్యామ్ సేఫ్టీ నిపుణుల బృందాన్ని పంపింది.

**వి .వీరాంజనేయులు,**
**తెలంగాణ బ్యూరో ప్రతినిధి, హైదరాబాద్.**

## అనిల్ జైన్ నాయకత్వంలోని బృందం



అనిల్ జైన్ నాయకత్వంలోని బృందం బరాజ్‌ను పరిశీలించి..పియర్స్ కుంగినట్లు పేర్కొంది. దానికి గల కారణాలను విశ్లేషించింది. వాస్తవానికి చేసిన పనికి తగ్గట్లుగా బిల్లు చెల్లించే పద్ధతిలో తెలంగాణ నీటి పారుదలశాఖ, ఎల్ అండ్ టీ మధ్య ఒప్పందం జరిగింది. ప్రాజెక్టు డిజైన్‌ను నీటిపారుదల శాఖ ఇచ్చింది. నిర్మాణ పనులను 2018 ఆగస్టు 25కు పూర్తి చేయాల్సి ఉండగా, 2020 జూన్ 29 నాటికి పూర్తయ్యాయి. నిర్మాణ వ్యయం రూ.3,062.79 కోట్లకు ఒప్పందం జరగ్గా, పెరిగిన ధరలను పరిగణనలోకి తీసుకొని మొత్తం రూ.3,348.24 కోట్లు చెల్లించారు. ఒప్పందం మేరకు తమ పని పూర్తయినట్లు 2021 మార్చి 15న సంబంధిత ఎస్ఈ ధ్రువీకరణ పత్రం ఇచ్చారు. ఒప్పందం ప్రకారం సివిల్ పనులకు డిఫెక్ట్ లయబిలిటీ పిరియడ్ 24 నెలలు. 2020 జూన్ 29 నుంచి 2022 జూన్ 29 వరకు డిఫెక్ట్ లయబిలిటీ పిరియడ్‌గా పేర్కొన్నామని,అధికారులు కూడా 2021 మార్చి 15న పని పూర్తయి ప్రాజెక్టును స్వాధీనం చేసుకొన్నట్లు సర్టిఫికెట్ ఇచ్చారని లేఖలో ఎల్ అండ్ టీ పేర్కొంది. అందువల్ల 2023లో దెబ్బతిన్న బరాజ్‌కు తమది బాధ్యత కాదని స్పష్టం చేసింది.ఐతే పని పూర్తయినట్లు సంబంధిత ఇంజినీర్లు ధ్రువీకరణ పత్రం ఇచ్చిన తేదీని పరిగణనలోకి తీసుకొన్నా,2021 మార్చి 15 నుంచి 2023 మార్చి 15 వరకే ఎల్ అండ్ టీ సంస్థకు నిర్వహణ బాధ్యత ఉంటుంది. మరి 2023 అక్టోబరు 21న బ్యారేజీకి నష్టం వాటిల్లితే.. దాని పునరుద్ధరణ బాధ్యత గుత్తేదారుదే అని నీటిపారుదల శాఖ ఎందుకు చెప్పింది? తామే చేస్తామని ఎల్ అండ్ టీ సంస్థ కూడా ఎందుకు ప్రకటించింది? అనేది కూడా ప్రశ్నార్థంగా మారింది.

## సిబిఐ పై మాట మార్చిన సీఎం



ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి కాలేశ్వరం పై మేడిగడ్డ బ్యారేజీ కుంగిన నేపథ్యంలో సిబిఐ విచారణకు డిమాండ్ చేశారని తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో భారతీయ జనతా లెజిస్లేచర్ పార్టీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. ఆయన అసెంబ్లీలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి తీరును తూర్పారబట్టారు. అధికారంలోకి వచ్చిన అనంతరం ముఖ్యమంత్రి మాట మారుస్తున్నారని, కాలేశ్వరం పై డొంక తిరుగుడు వ్యవహారానికి తెర లేపారని మండిపడ్డారు. అధికారం చేతిలో ఉన్నప్పుడు, కాలేశ్వరం ప్రాజెక్టు లో కోట్ల ఐదు రూపాయల అవినీతి బయట పడిందని భావించినప్పుడు, ముందు డిమాండ్ చేసినట్టుగా సిబిఐ విచారణకు ఎందుకు లేఖ రాయడం లేదని సూటిగా ప్రశ్నించారు. మరోవైపు సిబిఐ కూడా కాలేశ్వరం పై విచారణకు సిద్ధంగా ఉన్నట్టు హైకోర్టులో అఫిడవిట్ సమర్పించిన విషయాన్ని ఏలేటి మహేశ్వర్ రెడ్డి గుర్తు చేశారు. ముఖ్యమంత్రి వ్యవహరిస్తున్న తీరుతో, సిబిఐ విచారణ లో జాప్యంతో తెలంగాణ రాష్ట్ర సమాజానికి రేవంత్ రెడ్డి తప్పుడు సంకేతాలను ఇస్తున్నారని ఆయన తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. దీనికి సంబంధించి సిబిఐ విచారణకు లేక రాయాలని ముఖ్యమంత్రిని మహేశ్వర్ రెడ్డి భారతీయ జనతా పార్టీ తరపున అసెంబ్లీ వేదికగా కోరారు.

## ప్రశ్నార్థకంగా మారడం ఆందోళనకరం -ఈటల



ముఖ్యమంత్రి కేసీఆర్ కలలు కన్న కాళేశ్వరం ప్రాజెక్టు నీటి పాలయ్యిం దని బీజేపీ ఎన్నికల నిర్వహణ కమిటీ అధ్యక్షుడు ఈటల రాజేందర్ ఆరోపిం చారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై శ్వేత పత్రం విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. వేల కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన కాలేశ్వ రం ప్రాజెక్టు భవితవ్యం ప్రశ్నార్ధకంగా మారడం ఆందోళన కలిగిస్తున్నదని ఈటల రాజేందర్ పేర్కొన్నారు. సిబిఐ తోటి విచారణ జరిపించాలనేది తమ ప్రధానమైన డిమాండ్ అని ఆయన చెప్పారు.

## బ్యారేజీపై సమగ్ర విచారణ జరిపించాలి -జీవన్ రెడ్డి



ప్రాణహిత- చేవెళ్ల ప్రాజెక్ట్‌ను రీ డిజైన్ పేరుతో కాళేశ్వరం ప్రాజెక్టుగా పేరు మార్చి నాణ్యత లోపంతో మేడిగడ్డ బ్యారేజీను నిర్మించడం వల్లే కుంగిందని కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ అవినీతిపై కేంద్రం ఎందుకు న్యాయ విచారణ చేయడం లేదని ప్రశ్నించారు. మేడిగడ్డ ప్రాజెక్టు కుంగడంతో పరిసర ప్రాంత ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారన్నారు.ప్రాజెక్టు నిర్మాణంలో జరిగిన దోలతనాన్ని వెలుగులోకి తేవాలని, తగిన విచారణ జరిపించాల్సిందేనని, దోషులకు శిక్ష పడాల్సిందే జీవన్ రెడ్డి స్పష్టం చేశారు.

పాతరాతి యుగంతో ప్రారంభమైన మానవ పరిణామక్రమం ప్రస్తుతం డిజిటల్ ప్రపంచంలో నానోటెక్నాలజీ విప్లవం ఆధునిక మానవున్ని మరో సాంకేతిక లోకంలోకి తీసుకెళుతోంది. నానో విప్లవ ఆగమనంతో మానవజీవి తంలో పెను మార్పులు చోటు చేసుకుంటున్నాయి. మనకు తెలిసిగాని, తెలియకగాని, ప్రతి ఒక్కరు నానోటెక్నాలజీని వినియోగించటం అనివార్యమైంది. భూగోళమే ఓ కుటుంబమైంది. దూరాలు చెరిగి పోతున్నాయి. సరిహద్దులు కంచెలుగా నిర్వీరపోతున్నాయి. అరచేతిలో స్మార్ట్(ఫోన్) వైకుంఠం వెలసింది. విమానయానం సామాన్యుడికి చేరువయ్యింది. అంతర్జాలం ప్రపంచ మానవాళిని ఏకం చేస్తున్నది. ఆధునిక మనిషి అవధులు అపరిమితం అయ్యాయి. వీటన్నింటికీ నానో టెక్నాలజీ, డిజిటల్ విప్లవం కారణమవుతున్నాయి.

ఘన ద్రవ వాయు పదార్థాలన్నీ అణుపరమాణు నిర్మితాలని, పరమాణువుల్లో మౌళిక కణాలైన ఎలక్ట్రాన్, ప్రోటాన్, న్యూట్రాన్లు ఉంటాయని మనందరికీ విదితమే. సాధారణ పదార్థాలలో కణపరిమాణము మైక్రాన్ లేదా అంతకన్న ఎక్కువగా ఉంటుంది. ఈ పదార్థాలు త్రిమితీయ ఆకృతులు కలిగి తమ స్వాభావి క ధర్మాలను ప్రదర్శిస్తాయి. పదార్థ కణపరిమాణాన్ని 100 నానో మీటర్లలోపుకు నియంత్రించగలిగినపుడు అవి ప్రదర్శించే ధర్మాలు విలక్షణంగా, విచిత్రంగా ఉంటాయని "ఆచార్య రిచర్డ్ ఫెన్మన్" 1959లో గుర్తించాడు. దీనికి స్పందించిన శాస్త్ర సమాజం 1965లో అతనికి నోబెల్ బహుమతిని కూడా ప్రదానం చేయ డం సముచితంగా ఉంది. ఫెన్మన్ ఆవిష్కరణల తరువాత ఈ దృగ్విషయానికి 'నానోటెక్నాలజీ' అని 1974లో 'ఆచార్య నోరియో

## అరకొర కేటాయింపులతో ఆశలు నెరవేరేనా?

తనుగుచ్చి' నామకరణం చేశాడు. ఫెన్మన్ ఆలోచనల ప్రకాపం నానోటెక్నాలజీ సహాయంతో ప్రపంచ సమాచారాన్నంత ఒక కలవ్‌లో బంధించవచ్చున్నారు. అతని ఊహ ప్రకారం నానో ఇంజన్లను రక్తనాళాల్లోకి ప్రవేశ పెట్టి శస్త్రచికిత్సలు జరిపే రోజులు వస్తా యన్నారు. నానోమెటీరియల్స్ రూపకర్తలు "బిన్నింగ్", "రోరర్" కలిసి చేసిన కృషికి మెచ్చి 1986లో నోబెల్ పురస్కారము ప్రదానం చేశారు.

అణుపరమాణు పరిమాణము 100 నానోమీటర్ల కన్న తక్కువగా ఉన్నపుడు జనించే అసాధారణ ధర్మాలు, విలక్షణ అనువర్తనాలు, ఆధునిక పరికరాల రూపకల్పన వంటి అంశాలను చర్చించే వైజ్ఞానికశాస్త్ర విభాగాన్ని"నానో సైన్స్" అని, వీటి ఆధారంగా నిర్మితమైన సాంకేతిక విప్లవాన్ని "నానోటెక్నాలజీ" అని అంటారు. నానో మెటీరియల్స్ ప్రదర్శించే ప్రత్యేక ధర్మాలు మానవాళి దైనందిన జీవితాలను ఎంతో ప్రభావితం చేస్తున్నాయి. ఒక సాధారణ లోహ కణపరిమాణ ము మైక్రో స్థాయిలో ఉన్నపుడు ఎలక్ట్రాన్లన్నీ అపరిమిత స్వేచ్ఛను కలిగి సాధారణ ధర్మాలైన రంగు, వాహకత, వైరులుగా లేదా తీగెలుగా సాగే గుణాలను కలిగి ఉంటాయి. అదే లోహ కణపరిమాణము 100 నానోమీటర్ల కన్న తగ్గినపుడు ఎలక్ట్రాన్లు పరిమిత స్వేచ్ఛను కలిగి అసాధారణ విలక్షణ ధర్మాలకు దారి తీస్తాయి. సాధారణ స్వర్ణపు రంగు గోల్డన్ ఎల్లో ఉంటుందని అందరికి తెలిసిందే కదా. అదే బంగారము నానో కణ పరిమాణ మెటీరియల్ అయితే దాని వర్ణము నలుపు, ఎరుపు, గులాబీ లేదా బ్రౌన్ ఉండుట ఆశ్చర్యాన్ని కలుగజేస్తుంది. నానో బంగారము నీరు, కిరోసిన్, ఆమ్లంలో కరుగుట చూడవచ్చు. నానో మెటీరియల్స్ ప్రదర్శించే అసాధారణ ధర్మాల్లో విలక్షణ రంగులు, కాంతి ధర్మాలు, ఊహకందని ఇతర ధర్మాలు వస్తాయి. బంగారపు కణపరిమాణము 5-30 నానోమీటర్లకు తగ్గిస్తే దాని రంగు ఎరుపు అవుతుంది. అదే క్రమంలో కణ పరిమాణాన్ని మార్చిన కొద్దీ రంగులు మారతాయి. నానో కణాల ఆకృతులు గోళము, కడ్డీ, తీగ, త్రికోణములుగా మారిన వెంటనే ఆ పదార్థ ధర్మాలు మారుతాయి. సాధారణ పదార్థాలతో పోల్చితే నానో మెటీరియల్స్ భౌతిక రసాయన ధర్మాల్లో విలక్షణత ఉంటుంది. నానో మెటీరియల్స్ తయారు చేయటానికి రెండు పద్ధతులు ఉన్నాయి. కణపరి మాణాన్ని తగ్గిస్తూ 100 నానో మీటర్ల కన్న తగ్గించుట మ్నొదటి పద్ధతి. భౌతిక పద్ధతులన్నీ ఈ వర్గంలోకి వస్తాయి. పరమాణు, అణువులను కలుపుతూ నానో పరిమాణానికి తీసుకురావటం రెండవ పద్ధతి. రసాయన పద్ధతులు ఈ వర్గానికి చెందుతాయి. ఎలక్ట్రాన్ల స్వేచ్ఛాపరిమితుల ఆధారంగా నానో మెటీరియల్స్‌ను ఏకమితీయ తీగలు, ద్విమితీయ రేకులు, శూన్యమితీయ క్వాంటం డాట్లుగా వర్గీకరించవచ్చు. నానో కణ పరిమాణాన్ని వివిధ పరిమాణాల్లో నియంత్రించుట ద్వారా వివిధ ధర్మాలను మార్చుగలగడంతో మానవాళి సంక్షేమానికి నూతన దారులు తెరుచుకున్నాయి. వైద్యరంగంలో వ్యాధి నిర్ధారణ, నిర్దిష్ట ఔషధ ప్రయోగాలు, కణజాల ఉత్పత్తి మరియు రిపేర్, చికిత్స లాంటి శాఖల్లో నానోటెక్నాలజీ విభాగం ఉపయోగ పడుతున్నది. రసాయనశాస్త్రంలో ఉత్ప్రేరకము, వడపోత, రసాయన సంశ్లేషణ అవగాహన, అసాధారణ ధర్మాలుగల నానోమెటీరియల్స్ తయారు, పాలిమర్ల రూపకల్పన వంటి ప్రక్రియలో ఉపయోగిస్తారు. ఉష్ణబంధక పదార్థాలను రూపొందించి విద్యుత్తును ఆదా చేయడం, అధిక కార్యదక్షతగల సోలార్ సెల్స్ తయారీ, పర్యావరణ హిత శక్తి వినియోగము, బ్యాటరీ పునఃవాడకము వంటి ఉపయోగాలున్నాయి. సమాచార ప్రసార సాధనాల్లో మెమొరీ స్టోరేజ్, నావెల్ సెమీకండక్టర్ పరికరాలు, కార్బన్ నానో ట్యూబులు, క్వాంటం కంప్యూటర్ల తయారీలో నానో టెక్నాలజీ ఉప యోగపడుతుంది. ఏరో స్పేస్, రిఫైనరీలు, వాహన తయారీ, భవన నిర్మాణం వంటి రంగాల్లో ఉపయోగపడును. ఆహార పదార్థాల నాణ్యత పర్యవేక్షణ, ఫుడ్ ప్యాకింగ్, నానో కుక్కింగ్ ఆయిల్స్, నానో టీ, నానో చాకొలేట్స్, పింగాణి లేదా గాజుపై పూతలు, కంటి అద్దాలు, ముడ తలు పడని దుస్తువుల తయారీ, సన్ స్క్రీన్లు, వ్యవసాయ ఉత్పత్తులకు (నిలువ, ప్యాకింగ్, ప్రాసెసింగ్, రవాణ) సంబంధించిన పలు దశల్లో నానోటెక్నాలజీని వాడడం, వ్యర్థపదార్థాల తొలగింపు లాంటి అనేక రంగాల్లో నానో టెక్నాలజీ ఉపయోగిస్తారు.

## ఇంటర్ సిటీకి ఏసీ బోగీలెందుకు?

అన్నీ జెనరల్ బోగీలువెయ్యాలి . రైల్లో ప్రయాణం చెయ్యాలంటే ముందుగా రిజర్వేషన్ చేసుకుని వెళ్ళాలా ? అప్పటికప్పుడు అనుకొని రైళ్లలో ప్రయాణం చెయ్యటానికి కుదరదా ! పేరుకి వందేమాతరం రైలు , వందే భారత్ రైలు .. ఏదో జనం మీద ప్రేమ ఉండి చచ్చినట్లు స్పెషల్ రైళ్ళు !! అంతా బోగస్ ! జనాలను మోసపుచ్చటమే ! ఎక్కువ రైళ్లు ఏసీ రైళ్ళు . అతిపేదదేశంలో ఏసీ రైళ్ళు అవసరమా ? ఏదో నిమిషాలప్రకారం , సెకండ్లప్రకారం వస్తున్నట్లు టైం టేబుల్ !వచ్చేది గంట రెండుగంటల లేటు. లేకపోతే ఇండెఫినెట్ లేట్ . అంటే ఎపుడొస్తదో చెప్పలేము. పాసెంజర్ రైళ్ళు చాలాతక్కువ . ఉన్నా కూడా వాటికికూడా ఏసీ పెట్టెలూ , రిజర్వేషన్ పెట్టెలూ . రయిల్వే డిపార్టుమెంటు చిల్లరకొట్టు కాదుగదా !గూడూరు నుండి విజయవాడ ఇంటర్ సిటి నంబరు 12743 . ప్రయాణం 4 .30 గంటలు . దీనికి ఏసీ పెట్టెలు అవసరామా ! అన్నీ జెనరల్ బోగీలువెయ్యాలి. రెండో మూడో జెనరల్ పెట్టెలు వేస్తారు. జన్ం కిట కిట లాడుతు ఉంటారు . బోగీలో పైన పట్టుకోటానికి హ్యాండిల్స్ ఉండవు.
ఊగినపుడు వెళ్ళి పక్కవాళ్ళమీద పడిపోతారు. పరిష్కారం ఒక్కటె....అన్నీ జెనరల్ బోగీలు వెయ్యాలి. నో ఏసీ పెట్టెలు . బోగీల సంఖ్య పెంచాలి. ముఖ్యంగా రయిల్వే అనేది చింతపండు బెల్లం అమ్ముకొనే చిల్లర కొట్టు కాదు అన్నవిషయం కెంద్రప్రభుత్వం గ్రహించాలి.

**నార్నెవెంకటసుబ్బయ్య . 9290617819**

# శాసనసభాపక్ష నేతగా 'బీసీ'లు పనికి రారా?

■ బిసిని సిఎం చేస్తానన్న పార్టీలో ఈ దుస్థితి ఏంటి? ■ అనుభవం పేరుతో ఎల్‌పి నేత పేరు తెరపైకి ■ రాజాసింగ్‌కు ఏ బాధ్యతలు అప్పగించకపోవడం వెనుక ఏంజరిగింది? ■ కాషాయ పార్టీ కార్యకర్తలకు దిగమింగలేని కషాయం ఇది ■ రాజకీయ సమీకరణాల నేపథ్యంలోనే రెడ్డి సామాజిక వర్గానికి పదవి

**-ఫిరోజ్ ఖాన్**
**9640466464**



నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డిని శాసనసభాపక్ష నేతగా ఎన్నుకుంటూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఈయనతోపాటు ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్, కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డిలను శాసనసభాపక్ష ఉప నేతలుగా ఎన్నుకున్నారు. ఇంకా సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్ బాబుకు చీఫ్ విప్, ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తాకు విప్, పైడి రాకేశ్ రెడ్డికి కోశాధికారి, రామారావు పటేల్ కు బీజేఎల్పీ కార్యదర్శి పోస్టులు ఇచ్చారు. అయితే అసెంబ్లీ ఎన్నికల్లో 'బీసీ'ని ముఖ్యమంత్రిని చేస్తామని చెప్పిన పార్టీ.. బీసీలకు ప్రాధాన్యత ఇవ్వనట్లు అర్థమవుతున్నది. ఇచ్చిన హామీ అమలులో చిత్తశుద్ధి ఉంటే బీసీ ఎమ్మెల్యేకు ఈ పదవి దక్కి ఉండేది.

బీసీ సీఎం నినాదంతో ఈ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ ఎన్నికల కదనరంగంలో దిగింది. గతంలో ఎన్నడూ లేనంతగా ఎనిమిది స్థానాలను కైవసం చేసుకున్నది. ఇందులో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుంచి నాలుగు, ఉమ్మడి నిజామాబాద్ నుంచి మూడు, హైదరాబాద్ జిల్లా నుంచి ఒకరు ఎన్నికయ్యారు. అయితే ఎన్నికైన ఈ ఎనిమిది మందిలో గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్, నిర్మల్ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి మినహా మిగతావారంతా ఫస్ట్ టైమ్ గెలిచిన వారే. దీంతో అనుభవం పేరుతో ఏలేటి మహేశ్వర్ రెడ్డికి బీజేపీఎల్పీ పోస్టు అప్పగించినట్లు అధిష్టానం కార్యకర్తలకు చెబుతున్నట్లు తెలుస్తున్నది. ఈ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ సీనియర్ నాయకులంతా ఓటమి పాలయ్యారు. గోషామహల్ నుంచి ఒక్క రాజాసింగ్ మాత్రమే విజయం సాధించారు. అయితే బీజేపీఎల్పీ నేత పోస్టు తనకే ఇవ్వాలని ఆయన తొలుత డిమాండ్ చేసినా.. రాష్ట్ర నాయకత్వం అందుకు విముఖత వ్యక్తం చేసినట్లు తెలిసింది. బీజేపీ స్టేట్ చీఫ్ కిషన్ రెడ్డి సైతం ఆయనకు వ్యతిరేకంగా ఉన్నట్లు ప్రచారం జరిగింది. సిటీలో ఒక్క సీటు మాత్రమే గెలుపొందడం, రాజాసింగ్ గోషామహల్ కే పరిమితం కావడం, హిందూత్వ ఎజెండా తప్ప ఇతర అంశాలపై పట్టు లేకపోవడం, తెలుగు సరిగా మాట్లాడరాకపోవడంతో ఆయనకు బాధ్యతలు ఇవ్వనట్లు ప్రచారం జరిగింది. అయితే జహీరాబాద్ నుంచి ఆయనను ఎంపీగా పోటీ చేయించడంతోపాటు, రాష్ట్ర వ్యాప్తంగా ఆయన సేవలను వినియోగించుకోవాలనే ఉద్దేశ్యంతోనే అధిష్టానం రాజాసింగ్ కు శాసనసభాపక్ష బాధ్యతలు అప్పగించలేదని మరో చర్చ ఉన్నది. అయితే ఎనిమిది మందిలో ఏడుగురికి ఏదో ఒక పోస్టు అప్పగించిన అధిష్టానం.. రాజాసింగ్ కు ఏ బాధ్యతలు అప్పగించకపోవడం బీజేపీ కార్యకర్తల్లో హాట్ టాపిక్ గా మారింది. ఉమ్మడి రాష్ట్రం లో 'రెడ్డి'ల ఆధిపత్యం ముందు నుంచీ ఉన్నది. అయితే ప్రత్యేక తెలంగాణ ఏర్పాటయ్యాక అధికారం 'రావు'ల చేతుల్లోకి వెళ్లింది. దీంతో కాంగ్రెస్ 'రెడ్డి'లకు అధిక ప్రాధాన్యతనిచ్చి ముందుకు సాగి పవర్ లోకి వచ్చింది. ఇప్పుడు పార్లమెంట్ ఎన్నికల వేళ రాష్ట్రంలో తాము కూడా రెడ్డిలకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు చూపించుకోవడానికి బీజేపీ కూడా తాపత్రయపడుతున్నట్లు కనిపిస్తున్నది. అసెంబ్లీ ఎన్నికల సమయంలో రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న బీసీ నేత బండి సంజయ్ ను కావాలనే పక్కన పెట్టారనే ప్రచారం జరిగింది. రెడ్డి సామాజిక వర్గానికి చెందిన కిషన్ రెడ్డికి బాధ్యతలు అప్పగించింది. అయితే ఆ సమయంలో బీఆర్ఎస్ కు ప్రత్యామ్నాయంగా ఉన్న బీజేపీ మరింత కిందికి వెళ్లిపోయింది. ఇప్పుడు పార్లమెంట్ ఎన్నికల సమయంలోనూ కీలక పోస్టు అయిన శాసనసభాపక్షాన్ని కూడా బీసీలకు ఇవ్వకుండా రెడ్డిలకు అప్పజెబితే నష్టమేననే అభిప్రాయం వినిపిస్తున్నది. బీజేపీ నుంచి గెలుపొందిన ఎనిమిది మందిలో ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ ఒక్కరే బీసీ. మిగతా వారంతా ఇతర సామాజిక వర్గాలకు చెందిన వారు. అయితే బీసీ సీఎం నినాదంతో ఎన్నికల బరిలో నిలిచిన బీజేపీ.. తక్కువ స్థానాలను సాధించినా.. ఇచ్చిన మాట ప్రకారం బీసీలకు శాసనసభాపక్ష నేతగా ఎన్నుకుంటుందని మొదట ప్రచారం జరిగింది. అత్యంత సీనియర్ ఎమ్మెల్యే అయిన రాజాసింగ్ సైతం బీసీ అయిన పాయల్ శంకర్ కు మద్దతు ఇచ్చారని పార్టీలో చర్చ జరిగింది. అయితే ఆర్థిక, కుల, రాజకీయ సమీకరణాల నేపథ్యంలోనే మహేశ్వర్ రెడ్డికి ఈ పోస్టు దక్కినట్లు తెలుస్తున్నది. కాగా, సీఎం పదవికి అర్హులైన బీసీలు శాసనసభాపక్ష నేత పదవికి పనికి రారా? అని బీసీ సంఘాల నేతలు ప్రశ్నిస్తున్నారు

# అన్నదాతలపై కేంద్రం కన్నెర్ర

■ దేశ రాజధాని డిల్లి లో యుద్ధ వాతావరణం ■ ఈసారి రైతుల ఢిల్లీ ముట్టడి మరింత భీషణం ■ ఆరు నెలలు సరిపడా నిత్యావసర లతో వస్తున్న వేల మంది రైతులు ■ సరిహద్దుల్లో గతంలో సాగిన ఆందోళన చారిత్రాత్మకం ■ అంతకు మించి ఉండేలా రైతాంగ సంఘాల నిర్ణయం ■ ఎలాగైనా అణచివేయాలని భావిస్తున్న బిజెపి సర్కారు

**ఎన్.సీతారామయ్య**
**9440972048**




దేశానికి అన్నం పెట్టె రైతు అన్న మరోసారి దేశ రాజధాని ఢిల్లీ లో చలో ఢిల్లీ కార్యక్రమంతో ఆందోళనకు సిద్ధమయ్యారు అన్నదాతలపై కేంద్ర ప్రభుత్వం కన్నెర్ర చేస్తుంది. రైతుల ఆందోళనలను ఉక్కుపాదం త అణచివెస్తుంది. కార్యక్రమాన్ని అడ్డుకునేందుకుగాను నెల రోజుల పాటు దేశరాజధానిలో 144 సెక్షన్ విధిస్తూ పోలీసులు ఆదేశాలు జారీ చేశారు. డిల్లి ప్రస్తుతం రైతులు పోలిస్ ల మధ్య బికార యుద్ధం జరుగుతుంది. గతంలో కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన 3 వ్యవసాయ చట్టాలను వ్యతిరేకిస్తూ దేశ రాజధాని ఢిల్లీలో, ఢిల్లీ సరిహద్దుల్లో ఏడాది పాటు ఆందోళనలు చేసిన అన్నదాతలు ఇప్పుడు తమ డిమాండ్ల సాధనకు మరోసారి హస్తిన బాట పట్టేందుకు సిద్ధమయ్యారు. న్యూఢిల్లీ సరిహద్దులు పచ్చని పంటలు పండించే రైతుల ఉగ్రపద ఘట్టనలతో ఎర్ర బారుతున్నాయి. పంజాబ్, హర్యానా, పశ్చిమ ఉత్తరప్రదేశ్‌ల నుంచి పాతిక వేల మంది రైతులు అత్యాధునిక సౌకర్యాలు గలిగిన ఐదు వేల ట్రాక్టర్లతో ఆరు నెలలు సరిపడా నిత్యావసర సరకులు,ఇందనం మరియు ఇతరత్ర వస్తువులు పటుకున్ని దేశ రాజధానిని ముట్టడికివచ్చారు వారిని అడ్డుకోవడానికి ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసుకున్నది ఒక్క మాటాలో చెప్పాలి అంటే దేశ రాజధాని డిల్లి లో యుద్ధ వాతావరణం కనిపిస్తుంది. రైతుల ఢిల్లీ ముట్టడి ఎంత భీషణంగా ఉంటుందో 2020 నవంబర్ నుంచి 2021 నవంబర్ వరకు దాని సరిహద్దుల్లో సాగిన చారిత్రాత్మక ఆందోళనను గుర్తుకు తెచ్చుకొంటే తెలుస్తుంది. అప్పుడది ఢిల్లీకి సమాంతరంగా వెలిసిన ఉద్యమ నగరం అయింది. రైతులు తమ ట్రాక్టర్ల కిందే కాపురాలు పెట్టేశారు. ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం పంట మీది, పంట భూమి మీది రైతు ఆనవాళ్లు పూర్తిగా చెరిపి వేసి వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ శక్తుల పాదాక్రాంతం చేయడానికి, తగిన చర్చకు పెట్టకుండానే తెచ్చిన షుగర్ కోటెడ్ బిళ్ళల్లాంటి మూడు ముష్కర చట్టాలను అంతం చేసే వరకు ఆ ఉద్యమం ఆగలేదు. ఆ ఉద్యమంలో అనేక 700 మంది రైతులు మరణించారు.అనేక మంది అన్నదాతలను అరెస్టు చేశారు.2020 జనవరి 26 రిపబ్లిక్ డే నాడు ఆందోళనకారుల్లో ఒక బృందం దారి తప్పి ఎర్రకోట బురుజులకు చేరుకొన్న ఘట్టం సంచలనం సృష్టించింది. చిట్టచివరకు ఆ మూడు చట్టాలను ఉపసంహరిస్తున్నట్టు ప్రధాని మోడీ ప్రకటించక తప్పలేదు. ఆ సమయంలో ఆయన జాతికి క్షమాపణలు కూడా చెప్పుకొన్నారు. ఆ తర్వాత పార్లమెంట్‌లోనే ఆ మూడు చట్టాలకు ముగింపు పలికారు. అదే సమయంలో రైతులకు జరుగుతున్న ఇతర అన్యాయాలను తొలగించే విషయంలో చర్చల్లో వారికి ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఇంత వరకు నెరవేర్చలేదు. కనీస మద్దతు ధరల విధానానికి ప్రత్యేక చట్టం తీసుకు రావడం అందులో ఒకటి. ఇంకా స్వామినాథన్ కమిషన్ సిఫారసుల అమలు వంటివి ఉన్నాయి. రైతులు అంత మహోద్యమం జరిపినా వారి దయనీయ స్థితి ఇప్పటికీ మారలేదు. కొనబోతే కొరివి, అమ్మబోతే అడవి మాదిరిగానే కొనసాగుతున్నది. రైతుల ఆదాయాలను రెట్టింపు చేస్తామన్న వాగ్దానం ఎటుబోయిందో ఎవరికీ తెలియదు. ఉద్యమ సమయంలో రైతు ప్రతినిధులతో జరిపిన చర్చల్లో ప్రభుత్వం ఆడిన కపట నాటకం అంతా ఇంతాకాదు.తమ అపరిష్కృత సమస్యల విషయంలో, ప్రభుత్వానికి రైతులు అనేక సార్లు విజ్ఞప్తి చేసినా ప్రయోజనం లేకపోడంతో ఇప్పుడు దేశ వ్యాప్తంగా గల సుమారు 200 రైతు సంఘాల సంఘటిత శక్తితో ఛలో ఢిల్లీకి వచ్చారు.డిల్లి అంతటా144 సెక్షన్ పెట్టారు అప్పటి మాదిరిగానే ఢిల్లీలో బారికేడ్లు కఠిన ఆంక్షలు పెట్టారు రైతులు సమర సన్నద్ధతను చాటుతున్నారు. చర్చలు జరుపుతూనే అణచివేత చర్యలు తప్పవనే ప్రభుత్వం రైతులను హెచ్చరిస్తూ వుండడం పరిష్కారానికి ఆస్కారం కలిగించేటట్టు లేదు. అయితే కీలకమైన 2024 లోక్‌సభ ఎన్నికలకు ముందు ప్రధానిగా మోడీ హ్యాట్రిక్‌ను సాధించాలనే దీక్షతో పని చేస్తున్న బిజెపి పెద్దలు రైతులను మరొకసారి మోసం చేసే దుస్సాహసానికి పాల్పడబోరని ఆశిద్దాం.ప్రభుత్వం మోసకారి పన్నాగాలతో రైతుల డిమాండ్లను ఎల్లకాలం తిరస్కరించడానికే సిద్ధంగా వున్నదని రూఢి అవుతున్నట్టు సమాజ్‌వాది పార్టీ నేత అఖిలేశ్ యాదవ్ చేసిన ప్రకటన గమనించదగినది. పంట చేతికి వచ్చిన సమయంలో ధరలు పడిపోయి వారు పడుతున్న ఇక్కట్లకు అంతం లేదు. రైతుల మహోద్యమాలు పదే పదే చోటు చేసుకొంటే గాని వారు మరింత సమైక్యతతో దేశమంతటా ఒక పెనుశక్తిగా మారితే గాని వారిపై దేశీయ, అంతర్జాతీయ పెట్టుబడి సాధిస్తున్న దోపిడీ అంతం కాదు.

# ఎన్నికలకు ముందు కేంద్రం తీర్చలేని సమస్య

■ కృష్ణా ప్రాజెక్టుల అప్పగింతపై అసెంబ్లీలో యుద్ధం ■ బీఆర్ఎస్, కాంగ్రెస్ హెూరాహెూరీ గా తిట్ల దండకాలు ■ తప్పు మీదంటే... మీదంటూ పరస్పర ఆరోపణలు ■ తెలంగాణకు కేంద్రం అన్యాయం చేస్తుందన్న సందేశ మిచ్చే యత్నం ■ ప్రాజెక్టులు అప్పగించబోమంటూ అసెంబ్లీలో తీర్మానం ■ నోరు మెదపక సైలెంట్‌గా ఉండిపోయిన బీజేపీ శాసనసభ్యులు ■ ఆటలో అరటిపండుగా మారిన కమలం పార్టీ వ్యవహారం

**బి. వెంకట రమణ**
**94407 40015**




అసెంబ్లీలో కృష్ణా ప్రాజెక్టుల అప్పగింతపై యుద్ధం జరిగింది. బీఆర్ఎస్, కాంగ్రెస్ హెూరాహెూరీ తలపడ్డాయి. ఎవరి వాదన వారు వినిపించారు. ఇందులో రాజకీయం ఉందా.. రాష్ట్ర ప్రయోజనాలు ఉన్నాయా అన్న సంగతి తర్వాత కానీ.. అసలు విషయం రెండు పార్టీలు కలిసి బీజేపీని విలన్ ను చేశాయి. ప్రాజెక్టులు అప్పగించడం లేదా ఉంచుకోవడం రెండింటిలో దేన్నీ తమ విధానంగా చెప్పలేని పరిస్థితిలో బీజేపీ పడిపోయింది. ఈ వ్యవహారంలో బీజేపీ ఆటలో అరటిపండుగా మారింది. ఇది బీజేపీకి పార్లమెంట్ ఎన్నికలకు ముందు తీర్చలేని సమస్యే.

కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు కు ప్రాజెక్టులను అప్పగించిన వ్యవహారంపై అసెంబ్లీలో వాడివేడి చర్చ జరిగింది. ఈ చర్చ సారాంశం ఏమిటంటే కేంద్ర ప్రభుత్వమే ప్రాజెక్టులను బలవంతంగా తీసుకుంటూ తెలంగాణకు అన్యాయం చేస్తుందన్న సందేశం ఇవ్వడం. బీఆర్ఎస్ నేతలు అదే తరహా ప్రసంగాలు చేశారు. కాంగ్రెస్ నేతలూ అదే చెప్పారు. అయితే ఇక్కడ రాజకీయం ఏమిటంటే వీరి ప్రసంగాల్లో ఎక్కడా కేంద్రాన్ని తప్పు పట్టలేదు. కానీ.. అసలు విలన్ కేంద్రమేనన్న సంకేతాలను గట్టిగా పంపారు. ఈ రాజకీయం చూసి ఎలా స్పందించాలో తెలియక బీజేపీ నేతలు సైలెంట్ గా ఉండిపోయారు. కనీసం నోరు తెరవలేకపోయారు.

కృష్ణా ప్రాజెక్టుల్ని కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రానికి అప్పగిస్తోందనేది బీఆర్ఎస్ ప్రధాన ఆరోపణ. తాము అప్పగించే ప్రశ్నే లేదని.. గతంలోనే అప్పగిస్తూ సంతకాలు చేశారని కాంగ్రెస్ వాదిస్తోంది. దీనిపై అసెంబ్లీలో వాడివేడి చర్చ. ఇందులోనే తాము ప్రాజెక్టులు అప్పగించబోమని తీర్మానం చేసింది కాంగ్రెస్.. బీఆర్ఎస్ సమర్థిం చింది. మరి బీజేపీ ఎక్కడ ?. రెండు విధాలుగా ఇరుక్కుపోయింది బీజేపీ అందుకే సైలెంట్ అయిపోయింది. రెండు పార్టీలు కలిసి పరస్పర యుద్ధం చేసుకుంటున్నట్లుగా షో చేసి.. బీజేపీని విలన్ గా ప్రజల ముందు పెట్టాయన్న అనుమానాలు బీజేపీ నేతలు పెరు గుతున్నాయి. అసెంబ్లీ యుద్ధం చూస్తే తెలంగాణలో రాజకీయం అంతా బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య జరుగుతోందని అనిపిస్తే అందులో తప్పేమీ లేదు. ఎందుకంటే ఈ విషయంలో బీజేపీ తన వాదన కూడా వినిపించడానికి ఆసక్తి చూపించలేకపోయింది.

తెలంగాణలో బీఆర్ఎస్ , కాంగ్రెస్ మధ్యే ఏదో పోరాటం నడుస్తోందని.. రెండు పార్టీల మధ్యే యుద్ధం జరుగుతోందని అనిపించడానికి.. కృష్ణా ప్రాజెక్టుల పేరుతో రాజకీయం చేస్తున్నారని బీజేపీ అనుమానిస్తోంది. అసలు లేని వివాదాన్ని తెరపైకి తెచ్చి సభలు.. సమావేశాలు పెట్టుకుంటున్నారని.. ఇదంతా లోక్ సభ ఎన్నికల రాజకీయం అని గట్టిగా నమ్ముతోంది. కానీ.. కౌంటర్ ఇవ్వడానికి మాత్రం ఆ పార్టీకి సరైన అవకాశం .. వాయిస్ దొరకడం లేదు. కృష్ణా ప్రాజెక్టుల్ని తాము కాపాడుతున్నామంటే.. తాము కాపాడుతున్నామని బీఆర్ఎస్, కాంగ్రెస్ అసెంబ్లీ వేదికగా వాదించుకుటన్నాన్నాయి. నిజానికి విభజన చట్టం పాస్ అయినపుడే కేంద్రం అధీ నంలోకి ప్రాజెక్టులు వెళ్లాయి. పదేళ్లు బీఆర్ఎస్ అధికారంలో ఉంది. అప్పుడు కృష్ణా ప్రాజెక్టులపై కెఎంఆర్‌బి అజమాయిషీ మొదటి నుంచి ్నంది. ఎవరికి ఎపప్పుడు ఎంత నీళ్లు కావాలో కేఆర్‌ఎంబీనే నిర్ణయిస్తోంది. బోర్డు సమావేశం ఏర్పాటు చేసి.. ఒప్పందాల మేరకు నీళ్లుకేటాయిస్తోంది. పదేళ్లలో కేఆర్‌ఎంబీ రెండు రాష్ట్రాల అనుమతులతోనే కదా నీళ్లు ఇస్తోంది.

ఇప్పుడు కొత్తగా అధీనంలోకి తీసుకోవడం అంటే.. భద్రతను చేపట్టడం. కేంద్ర బలగాల పరిధిలోకి ప్రాజెక్టుల భద్రత తీసుకోవడం. ఇది ఎందుకు జరిగిందంటే.. పోలింగ్ రోజు ఏపీ సర్కార్ చేసిన నిర్వాకం వల్ల జరిగింది. పోలింగ్ రోజు సాగర్ డ్యాంపై ఏం జరిగిందో అందరూ చేశారు. ప్రాజెక్టును ఆక్రమించుకున్న ఏపీ పోలీసులు బలవంతంగా గేట్లు కూడా ఎత్తేసుకున్నారు. ఇదంతా రాజకీయ వ్యూహంలో భాగమన్న అనుమానాలు ఉన్నాయి. ఇది రెండు రాష్ట్రాల మధ్య ఘర్షణ వాతావరణం ఏర్పడటానికి కారణం అయింది. మరోసారి అలా జరగకుండా కేంద్రం రక్షణ ఏర్పాటు చేసింది. నిజానికి ఇది చేయడం కేంద్రానికి అవసరం. రాష్ట్రాల మధ్య సామరస్య వాతావరణం కాపాడాలి. ఇందులో రాజకీయాలకు చోటు లేదు. పైగా కేంద్ర ప్రభుత్వానికి తెలుగు రాష్ట్రాల్లో ఒకదానిపై ఇష్టం.. మరో రాష్ట్రంపై అయిష్టత చూపాల్సిన అవసరం లేదు. అంతిమంగా నువు కొట్టినట్లుగా నటించు.. నేను ఏడ్చినట్లుగా జీవిస్తానని.. రెండు పార్టీలు ఎవరూ ఊహించని రాజకీయం చేశాయి. ఇంత కాలం.. బీజేపీతో ఆ పార్టీ సన్నిహితం.. ఈ పార్టీ సన్నిహితం అని చెప్పి.. ప్రజలను తప్పుదోవ పట్టించారని.. ఇప్పుడు కాంగ్రెస్, బీఆర్ఎస్ మాత్రమే యుద్ధం చేస్తున్న భావన కల్పించేందుకు ప్రయత్నిస్తున్నారని బీజేపీ నేతలంటున్నారు. కానీ ఈ విషయాన్ని ప్రజలకు ఎలా చెప్పాలో మాత్రం వారికి అర్థం కావడం లేదు. పార్లమెంట్ ఎన్నికలకు ముందు బీజేపీకి ఇదో పెద్ద విషయంగా మారింది. తిప్పికొట్టలేక ప్రజల ముందు దోషిగా నిలబడాల్సి వస్తోంది

## వేసవిలో త్రాగునీటికి కటకట తప్పదు

2023 సంవత్సరం ఆద్యంతం వరుణుడు మొరాయించి, బొత్తిగా కరుణించక అటు రాష్ట్ర వ్యాప్తంగా రైతు సోదరులు అనావృష్టి పరిస్థితులతో తీవ్రంగా తమ వ్యవసాయ రంగంలో నష్ట పోవడంతో పాటు, ఇటు ఈ రాష్ట్ర ప్రజలు కూడా చాలా తీవ్రంగా తాగునీటికి ఈపాటికే అష్టకష్టాలు చవిచూశారు అనే మాట అక్షర సత్యం. ఇది ఇలా వుంటే రానున్నది ముసళ్ల పండుగ అన్నట్లు అతి త్వరలో రానున్న మండు వేసవి కాలంలో త్రాగునీటికి ప్రజలు ఇంకెంత ఇబ్బందుల పాలు కావాలో, ముఖ్యంగా గ్రామాలలోని ప్రజలు నీటి కోసం ఎన్ని కిలోమీటర్లు ప్రయాణించాలో , ఎంతెంత దూరం పోవాలో తెలియని అగమ్యగొచర పరిస్థితి వారిది.ఈలాంటి సంకట పరిస్థితుల్లో రానున్న 4 నెలలు ప్రజలకు నీటి కటకటలు తప్పవు,పైగా ఈ సమస్య మున్ముందు విశ్వరూపం చూపడం తథ్యం అనే చేదు వాస్తవం సైతం ఈపాటికే మనందరికి అరటి పండు ఓలిచిపెట్టినట్లుగా బొదపడింది.ఒక విధంగా చెప్పాలంటే త్రాగునీటి అవసరాలకు ప్రజలు తీవ్ర కసరత్తు సైతం చేయాల్సిన తప్పని పరిస్థితి వారిది కాబట్టి ఈ త్రాగునీటి కష్టాల నుంచి సామాన్య ప్రజలను కొంతలో కొంత బయట పడేయాలంటే మాత్రం గ్రామ, నగర పంచాయితీ వారు యుద్ధప్రాతిపదికన ప్రత్యేక శ్రద్ద తీసుకోని ప్రజల నీటి కష్టాలను తీర్చడానికి నడుం బిగించాల్సిందే. ఇందులో భాగంగా వాడ, వాడలకు, వీధి వీధికి నీళ్ల ట్యాంకులను ఒక క్రమపద్ధతిలో ప్రజలకు సప్లయ్ చేసి వారి నీటి దాహర్తిని తీర్చాల్సిన గురుతర బాధ్యత వారిపై ఎంతైనా వుంది. అదేమాదిరి సామాజిక సేవా సంస్థలు, బడా పారిశ్రామిక వేత్తలు, బిజినెస్ టైకూన్స్, అయా రంగాల సెలబ్రిటీస్,రాజకీయంగా ఉన్నత స్థానాల్లో వున్న వారు, ఉన్నత ప్రభుత్వ ఉద్యోగులు, సేవాభావం మెండుగా గల ధనికులు ఇలా ప్రతి ఒక్కరూ కూడా తమ వంతుగా ప్రజల నీటి అవసరాలు తీర్చేందుకు ఒక గొప్ప మహెూన్నత దృక్పథంతో ముందుకు రావాల్సిన మంచి, శుభ తరుణం ఇదే. ఎందుకంటే త్రాగునీరు అనేది ప్రతి ఒక్కరికి అత్యంత అవశ్యకమైన వనరు, అది లేకపోతే మానవ మనుగడకు సైతం తీవ్ర అంతరాయం ఖచ్చితంగా ఏర్పడి తీరుతుంది. వీటన్నింటిని దృష్టిలో పెట్టుకొని అంతో ఇంతో ఆర్థికంగా బాగా వున్న వారు ప్రతి ఒక్కరు కూడా తమ వంతుగా, తమ కర్తవ్యంగా ఈ నీటి ఎద్దడి నివారణకు తమ సర్వశక్తులు ఒడ్డి ' మానవసేవే మాధవసేవ ', ' ప్రార్థించే చేతులకన్నా సహాయం చేసే చేతులు మిన్న ' అనే నీతి సూత్రాలకు పట్టం కట్టి, త్రాగునీటి సమస్య పరిష్కారానికి సత్వరమే, తక్షణమే చాలా వేగవంతంగా చర్యలు చేపట్టి ప్రజల కనీస అవసరం అయిన ఈ నీటి తిప్పలను కొంతలో కొంత తీర్చకలిగితే మీరు ప్రజలకు ఎంతో గొప్ప మహాత్ కార్యం చేసిన వారవుతాం ఒక విధంగా అలాంటి తీవ్ర అనావృష్టి పరిస్థితులు నేడు మళ్ళీ మన కళ్ళ ముందు సాక్షాత్కరిస్తున్నాయి అనే మాట సత్య దూరం కాదు.

**- బుగ్గన మధుసూదనరెడ్డి,**
**9000369660**



# ఆరోగ్య కారణాలతోనే పోటీకి దూరం

**రాయబరేలీ ప్రజలకు కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు సోనియా లేఖ**

న్యూఢిల్లీ... రాజస్థాన్ నుండి రాజ్యసభకు నామినేషన్ పత్రాలను దాఖలు చేసిన ఒక రోజు తర్వాత, కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ తన లోక్‌సభ నియోజకవర్గమైన రాయ్బరేలీ ఓ భావోద్వేగ లేఖ రాశారు. వయస్సు కారణంగా వచ్చే అనారోగ్య కారణాల వల్ల వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయలేనని చెప్పారు. ఫిబ్రవరి 15న విడుదలైన ఆమె లేఖలో, 77 ఏళ్ల రాయ్బరేలీ ప్రజలకు నేరుగా కాకపోయినా వివిధ హోదాల్లో తమ సేవలను కొనసాగిస్తామని హామీ ఇచ్చారు. తన రాజకీయ ప్రయాణంలో తిరుగులేని మద్దతు ఇచ్చినందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సన్నిహిత సంబంధం చాలా పాతది. నా అత్తమామల నుండి వారసత్వంగా పొందడం నా అదృష్టంగా భావిస్తున్నాను. ఈ స్థలంతో మా కుటుంబానికి లోతైన సంబంధాలున్నాయి. స్వాతంత్ర్యానంతరం జరిగిన తొలి లోక్‌సభ ఎన్నికల్లో మీరు నా మామగారైన ఫిరోజ్ గాంధీని ఇక్కడి నుంచి ఎన్నుకుని ఢిల్లీకి పంపారు. అతని తర్వాత, మీరు నా అత్తగారు ఇందిరా గాంధీని మీ స్వంత వ్యక్తిగా ఆలింగనం చేసుకున్నారు. అప్పటి నుండి ఇప్పటి వరకు, ఈ బంధం జీవితంలోని ఎత్తుపల్లాలు, సవాళ్ల ద్వారా ప్రేమ, ఉత్సాహంతో కొనసాగింది.



# ఎలక్టోరల్ బాండ్స్ రాజ్యాంగ విరుద్ధం

**సుప్రీం కోర్టు సంచలన తీర్పు!**

## ఆర్టికల్ 19(1)తో పాటు సమాచార హక్కు చట్టం 4(1)లకు విఘాతం

- ప్రజల ప్రాథమిక హక్కులను ఉల్లంఘిస్తున్నాయని ఆగ్రహం
- నల్లధనాన్ని ఆరికట్టడానికి ఎలక్టోరల్ బాండ్లు ఒక్కటే మార్గం కాదని వ్యాఖ్య
- బాండ్ల జారీని తక్షణమే నిలిపివేయాలని బ్యాంకులకు సర్వోన్నత న్యాయస్థానం ఆదేశం
- కేంద్ర ప్రభుత్వంతో సహా రాజకీయ పార్టీలకు బిగ్ షాక్

న్యూఢిల్లీ.... ఎలక్టోరల్ బాండ్స్ రాజ్యాంగ విరుద్ధమని సుప్రీం కోర్టు సంచలన తీర్పునిచ్చింది. ఐదుగురు సభ్యుల ధర్మాసనం ఏకగ్రీవంగా ఎలక్టోరల్ బాండ్లు చట్ట విరుద్ధమని తెలిపింది. నల్లధనాన్ని ఆరికట్టడానికి ఎలక్టోరల్ బాండ్లు ఒక్కటే మార్గం కాదు. అనేక ప్రత్యామ్నాయ మార్గాలున్నాయి. విరాళాలు ఇచ్చే వారి వివరాలను గోప్యంగా ఉంచడం నేరం. ఎలక్టోరల్ బాండ్లు ప్రాథమిక హక్కులను ఉల్లంఘిస్తున్నాయని సుప్రీం తెలిపింది. రాజకీయ పార్టీలకు విరాళాలు ఇవ్వడం క్విడ్ ప్రో కో కు దారి తీస్తుందని సుప్రీం అభిప్రాయాన్ని వ్యక్త పరిచింది. రాజకీయ పార్టీలకు అందే నిధుల్లో పారదర్శకత తీసుకువచ్చే ప్రయత్నాల్లో భాగంగా కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని 2018 జనవరి 2న అమల్లోకి తెచ్చింది. ఈ పథకాన్ని సవాల్ చేస్తూ ఏడీఆర్, కాంగ్రెస్ నాయకురాలు జయా ఠాకుర్, సీపీఎం, మరో పిటిషనర్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. 2024 సార్వత్రిక ఎన్నికల కోసం ఎన్నికల బాండ్లను ప్రారంభించడానికి ముందే ఈ పథకంపై సమగ్ర విచారణ అవసరమని న్యాయవాది ప్రశాంత్ భూషణ్ చేసిన విజ్ఞప్తిని సుప్రీంకోర్టు పరిగణనలోకి తీసుకుంది. ఈ క్రమంలోనే గతేడాది అక్టోబరులో విచారణ జరిపిన న్యాయస్థానం అప్పుడు తీర్పును రిజర్వ్ చేసింది. తాజాగా నేడు తీర్పును వెలువరించింది. నల్లధనం పేరు మీద సమాచారాన్ని దాచలేరు. ఎలక్టోరల్ బాండ్లను రద్దు చేయాల్సిందే అని సుప్రీం సంచలన తీర్పునిచ్చింది. ఎలక్టోరల్ బాండ్లు అనేవి ఆర్టికల్ 19(1) తో పాటు సమాచారహక్కు చట్టానికి విఘాతం కలిగించేవిగా ఉన్నాయని పేర్కొంది.

**క్విడ్ ప్రోకోకు దారితీసే అవకాశం..**

సంస్థల నుంచి అపరిమిత రాజకీయ విరాళాలను అనుమతించే కంపెనీల చట్టంలో చేసిన సవరణలు ఏకపక్షంగా, రాజ్యాంగ విరుద్ధంగా ఉన్నాయని పేర్కొంది. కంపెనీలు ఇచ్చే విరాళాలు పూర్తిగా క్విడ్ ప్రోకో ప్రయోజనాలకు అనుకూలంగా ఉండటంతో పారదర్శకత లోపించిందని.. అందువల్ల ఎన్నికల బాండ్ల ద్వారా వచ్చే విరాళాలను తప్పనిసరిగా బహిర్గతం చేయాల్సిందేనని స్పష్టం చేసింది. 2017లో ఆదాయపు పన్ను చట్టంలో చేసిన మార్పు (పెద్ద విరాళాలను కూడా గోప్యంగా ఉంచడం) రాజ్యాంగ విరుద్ధం. 2017లో ప్రజాప్రాతినిధ్య చట్టంలో మార్పు కూడా రాజ్యాంగ విరుద్ధం. కంపెనీ చట్టంలో మార్పు కూడా రాజ్యాంగ విరుద్ధం. ఈ సవరణల కారణంగా లావాదేవీ ప్రయోజనం కోసం ఇచ్చిన విరాళాల గురించిన సమాచారం కూడా దాచబడుతుంది. 2019 ఏప్రిల్ 12 నుంచి ఇప్పటివరకు రాజకీయ పార్టీలకు వచ్చిన ఎన్నికల బాండ్ల వివరాలను మార్చి 6వ తేదీలోగా కేంద్ర ఎన్నికల సంఘానికి సమర్పించాలని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కు సుప్రీం ఆదేశాలు జారీ చేసింది. మార్చి 13 లోగా ఆ వివరాలను వెబ్సైట్లో ప్రచురించాలని ఈసీని ఆదేశించింది. రాజకీయ పార్టీలు ఇంకా క్యాష్ చేసుకోని బాండ్లను బ్యాంకుకు తిరిగి ఇవ్వాలని సుప్రీం తీర్పునిచ్చింది. ఎలక్టోరల్ బాండ్లకు సంబంధించి ఏడీఆర్ దాఖలు చేసిన పిటిషన్ను భారత ప్రధాన న్యాయమూర్తి డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం విచారించింది. ఇందులో సీజేఐతో పాటు జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ జేబీ పార్దివాలా, జస్టిస్ మనోజ్ మిశ్రా ఉన్నారు. దేశంలోని అధికార పార్టీ, భారతీయ జనతా పార్టీ 2022-23 సంవత్సరంలో సుమారు రూ. 720 కోట్ల విరాళాలను స్వీకరించినట్లు సమాచారం. కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్), కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా-మార్క్సిస్ట్ (సిపిఐ-ఎం), నేషనల్ పీపుల్స్ పార్టీ (ఎన్పిపి) అనే నాలుగు ఇతర జాతీయ పార్టీలు అందుకున్న మొత్తం మొత్తం కంటే బీజేపీకి విరాళాల రూపంలో లభించిన మొత్తం ఐదు రెట్లు ఎక్కువ. అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ (ఏడీఆర్) ఈ విషయాన్ని వెల్లడించింది. బుధవారం ఏడీఆర్ విడుదల చేసిన గణాంకాల ప్రకారం, 2022-23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి జాతీయ పార్టీలు 12,167 విరాళాల (రూ. 20 వేలకు పైగా) ద్వారా మొత్తం రూ. 850.438 కోట్లు అందుకున్నాయి.

**కాంగ్రెస్కి దాదాపు రూ. 80 కోట్ల విరాళాలు**

దేశంలోని ఆరవ జాతీయ పార్టీ, బహుజన్ సమాజ్ పార్టీ , 2022-23 ఆర్థిక సంవత్సరంలో రూ. 20,000 కంటే ఎక్కువ విరాళం అందలేదని ప్రకటించింది. గత 17 ఏళ్లుగా పార్టీ నుంచి ఇలాంటి సమాచారమే వస్తోంది. నమోదిత రాజకీయ పార్టీలు ఒక ఆర్థిక సంవత్సరంలో తమకు వచ్చిన రూ. 20,000 కంటే ఎక్కువ వ్యక్తిగత విరాళాలను వెల్లడించడం తప్పనిసరి. బీజేపీకి 7,945 విరాళాల ద్వారా రూ. 719.858 కోట్లు, కాంగ్రెస్కు 894 విరాళాల ద్వారా రూ. 79.924 కోట్లు వచ్చాయి.

**జాతీయ పార్టీలకు ఢిల్లీ నుంచి అత్యధిక విరాళాలు**

అదే కాలానికి కాంగ్రెస్, ఆప్, ఎన్పీపీ, సీపీఐ(ఎం) ప్రకటించిన మొత్తం విరాళాల కంటే బీజేపీ ప్రకటించిన విరాళాలు ఐదు రెట్లు ఎక్కువ. ఈశాన్య ప్రాంతంలో జాతీయ పార్టీ హోదా కలిగిన ఏకైక రాజకీయ పార్టీ ఎన్పిపి. జాతీయ పార్టీలకు ఢిల్లీ నుంచి రూ. 276.202 కోట్లు విరాళాలు అందాయని, గుజరాత్ రూ. 160.509 కోట్లు, మహారాష్ట్ర రూ. 96.273 కోట్లు విరాళాలు అందజేసినట్లు ఏడీఆర్ వెల్లడించింది.



# దేశ ఆత్మగౌరవాన్ని ప్రపంచంలో పెట్టిన ఘనత మోడీదే

- దేశంలో మూడోసారి ప్రధాని మోడీనే
- 140 మంది కోట్ల అభిమానాన్ని చూరగొన్న నాయకుడు
- మంచికి మారుపేరు కొండా విశ్వేశ్వర్ రెడ్డి
- చేవెళ్ల పార్లమెంట్‌లో బిజెపిని గెలిపించాలి
- ఈటల రాజేందర్

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: చేవెళ్ళ బిఆర్ఎస్ ఎంపీపీ రమణారెడ్డి బీజేపీలో చేరుతున్న సందర్భంగా చేవెళ్ళలో కొండా విశ్వేశ్వరరెడ్డి ఏర్పాటు చేసిన ర్యాలీకి, సభకు హాజరైన ఈటల రాజేందర్. రమణారెడ్డికి కాషాయ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన నేతలు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా నరేంద్రమోదీ గురించి ప్రజలు ఏమనుకుంటున్నారో చూస్తున్నాం. ఇంత ప్రజాధరణ కలిగిన నాయకున్ని నాజీవితంలో చూడలేదు. ప్రాంతాలు, సంస్కృతి తేడా లేకుండా గల్లా ఎగురవేసి మా ప్రధాని అని చెప్పుకుంటున్నారు. గుజరాత్ సీఎంగా ఎక్కాడా మచ్చలేకుండా పాలన అందించి అభివృఎద్ధి చేశారు. 2014 లో మోడీ హయాంలో సంకీర్ణ రాజకీయాలకి స్వస్తిచెప్పి సుస్థిరమైన ప్రభుత్వాన్ని ఏర్పాటుచేశారు. ఐదేళ్ళ తరువాత ఎన్నికలకు వెళుతూ ఇప్పటి కాంగ్రెస్, బిఆర్ఎస్ లాగా అమలుకాని హామీలు ఇవ్వలేదు. దేశ ఆత్మగౌరవం ప్రపంచపటం మీద ఆవిస్కరిస్తా అని చెప్పి ఓటు అడిగితే.. రెండవ సారి 303 సీట్లు బీజేపీకి ఇచ్చి అజేయమైన, పటిష్టమైన శక్తిగా నిలిపారు. ఊరికే చెయ్యి ఊపితే, మాటలు చెప్తే రాలేదు. పటిష్టమైన కార్యదీక్షతో ఇది సాధ్యమయ్యింది. ఒకప్పుడు మన రాష్ట్రపతి అబ్దుల్ కలాం అమెరికాకు వెళితే విమానాశ్రయంలో బూట్లువిప్పి చెక్ చేశారు. ఇప్పుడు అదే అమెరికా ప్రెసిడెంట్స్ మన ప్రధాని కరచాలనం కోసం ఎదురుచూస్తున్నారు. వారి భుజంమీద చేయి వేసి మాట్లాడేస్థాయికి మనం ఎదిగాం. కరోనా సమయంలో ప్రపంచంలోని అనేక మంది అధ్యక్షులు దేవుడిమీద భారం వేస్తే.. భారతదేశ ప్రజలకు ధైర్యం ఇచ్చిన వ్యక్తి నరేంద్రమోడీ. ప్రపంచానికి వాక్సిన్ అందించిన వ్యక్తి మోదీ. రాముడి పుట్టిన అయోధ్యలో గుడి కట్టాలని అద్వానీ దేశమంతా తిరిగారు. సుప్రింకోర్టు తీర్పుచ్చిన తరువాత అన్ని వర్గాల వారిని ఒప్పించి మెప్పించి రామమందిరం కట్టి 140 కోట్ల భారతీయులకు అంకితం ఇచ్చిన వ్యక్తి నరేంద్రమోదీ. కాశ్మీర్ లాల్ చౌక్ లో మువ్వొన్నెల జెండా ఎగరాలంటే ప్రాణాలు పోవాల్సిందే అనే పరిస్థితి నుండి స్వేచ్చగా భారత జెండా ఎగురవేసుకుంటున్నాం అంటే ఆ ఘనత మోదీ దే అన్నారు. గతంలో మనమీద ఏ దేశం దాడి చేస్తుందో అనే భయం ఉండేది. ఈరోజు అదిలేదు. సుభిక్షంగా ఉంది. శ్రీలంక, నేపాల్, బంగ్లాదేశ్ కి ఆపదవస్తే ఆదుకుంటున్న దేశం భారతదేశం. పాకిస్థాన్, బలుశ్చిస్థాన్లో లో ఉన్న ప్రజలు కూడా భారతదేశంలో కలుస్తామని ఉద్యమిస్తున్నారు అంటే ఎంత గొప్పగా ఎదిగామో చూడండి. ప్రేమ తప్ప ద్వేషం లేని వ్యక్తి కొండా విశ్వేశ్వర్ రెడ్డి. వచ్చే ఎన్నికల్లో నరేంద్రమోదీని గెలిపించడం అంటే విశ్వేశ్వరెడ్డిని గెలిపించడం. ఆనాడు తెలంగాణ ఉద్యమంలో రాజకీయాలతో జెండాలతో సంబంధం లేకుండా ఉద్యమించాం ఇప్పుడు కూడా రాజకీయాలు, జెండాలతో సంబంధం లేదు. భారతకీర్తి పతాకం ప్రపంచపటం మీద ఎగురవేయాలి అంటే బీజేపీకి ఓటు వేయాలని కోరుతున్న అని ఈటల రాజేందర్ అన్నారు.

# కాగ్ కన్నెర్ర

- దుబారా పెంచారు-ఫాయిదా మరిచారు
- అసెంబ్లీలో నివేదికతో సర్కారీ డొల్లతనం బట్టబయలు
- కాళేశ్వరంపై కీలక అంశాల ప్రస్తావన

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: హైదరాబాద్:తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో కాగ్ నివేదికను గురువారం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టింది. కాళేశ్వరం వ్యయం భారీగా పెరిగినప్పటికీ , ప్రయోజనాల్లో అదనపు పెరుగుదల లేదని కాగ్ పేర్కొంది. కాళేశ్వరం ప్రాజెక్టుకు ప్రతి ఏటా విద్యుత్ వినియోగానికి రూ. 3.555 కోట్లు అదనపు వ్యయం పెరిగిందని ఈ నివేదిక వివరించింది. రీ ఇంజనీరింగ్ మార్పుల వల్ల అప్పటికే చేసిన కొన్ని పనులు నిరర్థకమయ్యాయని కాగ్ నివేదిక వెల్లడించింది. రీ ఇంజనీరింగ్ మార్పుల వల్ల రూ. 765 కోట్ల నష్టం వాటిల్లిందన్నారు. పనుల అప్పగింతలో నీటిపారుదల తొందరపాటు ప్రదర్శించిందని కాగ్ అభిప్రాయపడింది. డీపీఆర్ ఆమోదానికి ముందే రూ. 25 వేల కోట్ల విలువైన 17 పనులు అప్పగించారని కాగ్ నివేదిక తెలిపింది. అవసరం లేకున్నా కాళేశ్వరం మూడో టీఎంసీ పనులు చేపట్టారని కాగ్ అభిప్రాయపడింది. అదనపు టీఎంసీ కోసం చేపట్టిన పనులతో రూ. 25 వేల కోట్లు అదనపు వ్యయంగా కాగ్ తెలిపింది. సాగునీటిపై మూలధన వ్యయం ఒక్కో ఎకరానికి రూ. 6.42 లక్షలు అవుతుందని కాగ్ వివరించింది. ప్రాజెక్టు ప్రయోజన వ్యయ నిష్పత్తి 1.51 గా అంచనా వేసినట్టుగా కాగ్ తెలిపింది. ప్రాజెక్టు ప్రయోజన వ్యయ నిష్పత్తి 0.75 గా తేలిందని కాగ్ వివరించింది. అంతేకాదు ప్రాజెక్టు ప్రయోజన, వ్యయ నిష్పత్తి మరింత తగ్గే అవకాశం కూడా ఉందని కాగ్ అభిప్రాయపడింది. లోతైన భూకంప సంబంధిత అధ్యయనాలు చేయకుండానే మల్లన్నసాగర్ నిర్మించినట్టుగా కాగ్ పేర్కొంది. 2022 మార్చి నాటికి రాష్ట్ర ఆర్థిక పరిస్థితులపై కాగ్ నివేదికను వెల్లడించింది. రెవిన్యూ రాబడి ఎక్కువ చూపి రెవెన్యూ లోటును తక్కువ చూపినట్టుగా కాగ్ అభిప్రాయపడింది. విద్య, వైద్యం మీద ఖర్చులో రాష్ట్రం వెనుకబడి ఉందని తెలిపింది. రాష్ట్రప్రభుత్వం చేసిన వ్యయంలో విద్యపై 8 శాతం మాత్రమే ఖర్చు చేశారని కాగ్ వివరించింది. మొత్తం వ్యయంలో ఆరోగ్యంపై 4 శాతం మాత్రమే ఖర్చు చేశారని కాగ్ తెలిపింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ మధ్య ఆస్తులు, అప్పుల పంపకంపై పురోగతి లేదని కాగ్ వివరించింది. విభజన ఆస్తుల పంపకాల విషయమై తగినంత దృాష్టి లేదని కాగ్ అభిప్రాయపడింది. రూ. 1.18 లక్షల కోట్ల బడ్జెట్ వెలుపలి రుణాలను బడ్జెట్ లో వెల్లడించలేదని కాగ్ పేర్కొంది. అప్పుల ద్వారానే రెవిన్యూ లోటును భర్తీ చేయాల్సి వచ్చిందని కాగ్ తెలిపింది. రుణాలపై వడ్డీ 2032-33 నాటికి రూ. 2.52 లక్షల కోట్లు చెల్లించాల్సి వస్తుందని కాగ్ అభిప్రాయపడింది. బడ్జెట్ కేటాయింపులతో పోలిస్తే సంక్షేమ పథకాలపై ఖర్చు తక్కువగా ఉందని కాగ్ వివరించింది.

### మరో భారీ నౌకను ధ్వంసం చేసిన

# ఉక్రెయిన్ సముద్ర డ్రోన్

**రష్యాకు నిద్రపట్టనీయని ఉక్రెయిన్ స్పెషల్ ఫోర్స్‌లోని యూనిట్-13**

మాస్కో: రష్యా కు చెందిన భారీ ల్యాండింగ్ నౌక సీజర్ కునికోవ్‌ను ధ్వంసం చేసినట్లు ఉక్రెయిన్ ఇంటెలిజెన్స్ డైరెక్టరేట్ బుధవారం ప్రకటించింది. ఈ దాడి క్రిమియా జలాల్లో జరిగినట్లు వెల్లడించింది. ఈ మేరకు ఒక వీడియోను విడుదల చేసింది. ఈ నౌకపై మాగురా-వీ5 శ్రేణి సముద్ర డ్రోన్లతో స్పెషల్ ఫోర్స్లోని యూనిట్-13 దాడి చేసినట్లు తెలిపింది. దీంతో ఆ నౌక మునిగిపోవడం మొదలుపెట్టింది. ఇక్కడ రష్యా దళాలు సహాయ కార్యక్రమాల కోసం హెలికాప్టర్లను కూడా ఉపయోగించినట్లు స్థానిక మీడియా కథనాలు చెబుతున్నాయి. ప్రాణనష్టం వివరాలు తెలియరాలేదు. మాస్కో మాత్రం ఈ ఘటనపై మౌనం వహిస్తోంది. దీనిపై ప్రశ్నకు క్రెమ్లిన్ ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్ మాట్లాడుతూ.. ఈ విషయాన్ని రక్షణ శాఖలోని వారిని అడగాలన్నారు. సీజర్ కునికోమ్ను రష్యా ప్రాజెక్ట్ 775 కింద తయారు చేసింది. ఇది 87 మంది సిబ్బందిని తీసుకెళ్లగలదు. సిరియా, జార్జియా, ఉక్రెయిన్ యుద్ధాల్లో ఇది కీలక పాత్ర పోషించింది. ఇటీవల కాలంలో రష్యాకు చెందిన చాలా ముఖ్య నౌకలు నల్ల సముద్రంలో ఉక్రెయిన్ దెబ్బకు మునిగిపోయాయి. ఒక దశలో రష్యా నల్లసముద్ర దళంలోని నౌకలను నోవోరోస్యాక్ పోర్టు తరలించాల్సి వచ్చింది. ఫిబ్రవరి నెలలోనే ఉక్రెయిన్ రెండు నౌకలను ముంచినట్లైంది. 1వ తేదీన జరిపిన దాడిలో ఒక మిసైల్ బోటును ధ్వంసం చేసింది. అప్పుడు కూడా మాగురా వీ5 వినియోగించింది. గతంలో జెట్స్కీలుగా వాడిన వాటితో ఉక్రెయిన్ ఈ సముద్ర డ్రోన్లను అభివృఎద్ధి చేసింది. వీటిని రిమోట్ కంట్రోల్ సాయంతో విడిగా.. లేదా గుంపుగా కూడా వినియోగించవచ్చు.

# సర్కారు బంజారాల పక్షపాతి

**ఇందిరమ్మ రాజ్యంలో అంతా సుభిక్షం**

- గిరిజన హక్కులు కాంగ్రెస్‌తోనే సాధ్యం
- పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు కోసం కృషి చేయండి
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- బంజారా భవన్‌లో సంత్ శ్రీ సేవాలాల్ 285 జయంతి

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: బంజారా సోదరులను కలవడమంటే కాంగ్రెస్ కుటుంబ సభ్యులను కలుసుకున్నంత ఆనందంగా ఉన్నదని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. 1976లో ఇందిరమ్మ బంజారాలను ఎస్టీ జాబితాలో చేర్చారని పేర్కొన్నారు. గురువారం హైదరాబాదు బంజారా భవన్ లో జరిగిన శ్రీ సేవాలాల్ 285 జయంతి ఉత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ కార్యక్రమంలో రేవంత్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి ప్రభుత్వ ఉద్యోగాల్లో బంజారాలు కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. దామాషా ప్రకారం నిధులు కేటాయించిన ఘనత సోనియాగాంధీది అని చెప్పారు. దొరల రాజ్యం పోవాలి,పేదల రాజ్యం రావాలని మీరు నినదించారనీ,మీ ఆశీర్వాదంతో తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ఏర్పడింది అని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. సేవాలాల్ జయంతిని ఆప్షనల్ హాలిడేగా ప్రభుత్వం నిర్ణయించిందని,సేవాలాల్ జయంతి ఉత్సవాలు జరిపేందుకు కోటి కాదు, మరో కోటి జత చేసి రూ. 2కోట్లు విడుదల చేస్తున్నాం అన్నారు. తక్షణమే జీవో మంజూరు చేయాలని అధికారులకు ఆదేశిస్తున్నానన్నారు. అన్ని తండాల్లో పాఠశాలలు నిర్మించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందాని, చదువులను తండాకు తీసుకెళ్లే బాధ్యత మాది అని ముఖ్యమంత్రి చెప్పారు. గ్రామ పంచాయతీలుగా మారిన అన్ని తండాలకు బీటీ రోడ్లు వేసే బాధ్యత ప్రభుత్వానిది అని, గ్రామ పంచాయతీలుగా మారిన తండాలకు పంచాయతీ భవనాలు నిర్మిస్తామన్నారు. కరెంటు, తాగునీరు, ఏ సమస్య ఉన్నా ప్రభుత్వం దృాష్టికి తీసురండి అన్నారు. మీ అభివృద్ధి కోసం మా ప్రభుత్వం కృాషి చేస్తుంది. అన్ని నియోజకవర్గాల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ రెసిడెన్షియల్స్ లో అన్ని వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటాం. చదువుకున్నప్పుడే సమాజంలో గౌరవం ఉంటుంది.

చదువుల బాట పట్టండి.. సంత్ సేవాలాల్ మార్గంలో నడవండి.. 70రోజుల్లో ఏ ఒక్క రోజు కూడా మేం సెలవు తీసుకోలేదు. ఇది




ఎవరికీ కనిపించకుండా దాచుకునే ప్రభుత్వం కాదు. మీ కోసం, మీ అభ్యున్నతి కోసం కష్టపడే ప్రభుత్వం. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి గెలువు కోసం కృాషి చేయండి అంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సందర్భంగా బంజారాలకు పిలువునిచ్చారు.

# నోట్ల కంటే ఓట్లకే శక్తి ఎక్కువని రుజువైంది

**ఎన్నికల బాండ్లపై సర్వోన్నత న్యాయస్థానం తీర్పును స్వాగతించిన కాంగ్రెస్**

డిల్లీ: రాజకీయ పార్టీలకు నిధులు సమకూర్చేందుకు తీసుకొచ్చిన ఎన్నికల బాండ్లు రాజ్యాంగ విరుద్ధమంటూ సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పుపై కాంగ్రెస్ పార్టీ హర్షం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా కేంద్రం, ఈసీ తీరుపై విమర్శలు గుప్పించింది. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ దీనిపై స్పందిస్తూ.. ఎన్నికల బాండ్లను మోదీ సర్కారు కమీషన్లకు మాధ్యమంగా మార్చేసింది. ఈ రోజు ఇది కోర్టులో రుజువైంది అని దుయ్యబట్టారు. మోదీ సర్కారు తీసుకొచ్చిన ఎన్నికల బాండ్ల పథకం.. పార్లమెంట్ ఆమోదించిన రెండు చట్టాలను, రాజ్యాంగాన్ని ఉల్లంఘించిందని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. నోట్ల కంటే ఓట్లకే శక్తి ఎక్కువ అనే వాస్తవాన్ని ఈ తీర్పు బలపర్చింది. దీన్ని మేం స్వాగతిస్తున్నాం అని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ ఎక్స్ (ట్విటర్)లో రాసుకొచ్చారు. చందాలిచ్చే దాతలకు ప్రత్యేక అధికారాలు కల్పిస్తున్న మోదీ ప్రభుత్వం.. అన్నదాతలకు పదే పదే అన్యాయం చేస్తోందని ఆయన దుయ్యబట్టారు. వీవీప్యాట్ల సమస్యలపై రాజకీయ పార్టీలతో సమావేశమయ్యేందుకు ఈసీ ప్రతిసారీ నిరాకరిస్తోందని, ఈ అంశాన్ని కూడా సుప్రీంకోర్టు పరిగణనలోకి తీసుకుంటుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఓటింగ్ ప్రక్రియ అంతా పారదర్శకంగా జరుగుతుంటే.. రాజకీయ పార్టీలతో సమావేశమయ్యే విషయంలో ఎందుకింత మొండితనంగా వ్యవహరిస్తున్నారని ఈసీని ప్రశ్నించారు. ఎన్నికల బాండ్ల పథకం సమాచార హక్కు, ఆదాయపు పన్ను చట్టాలను



ఉల్లంఘిస్తోందని సుప్రీంకోర్టు తన తీర్పులో పేర్కొంది. ఈ విరాళాలు క్విడ్ ప్రోకోకు దారితీయొచ్చని అనుమానం వ్యక్తం చేసింది. ఈ పథకం రాజ్యాంగ విరుద్ధమని, వెంటనే ఎన్నికల బాండ్ల జారీని ఎస్బీఐ నిలిపివేయాలని ఆదేశించింది.

# క్యాన్సర్‌కు వ్యాక్సిన్ వస్తోంది

**త్వరలోనే అందుబాటులోకి తెస్తున్నాం**

- రష్యా శాస్త్రవేత్తలు వ్యాక్సిన్‌ను తయారు కీలక దశకు చేరింది
- రష్యా దేశ అధ్యక్షుడు పుతిన్ ప్రకటన

మాస్కో.... ప్రపంచాన్ని వణికిస్తున్న అతి భయంకరమైన వ్యాధుల్లో క్యాన్సర్ ఒకటి. ఇప్పటివరకు ఈ వ్యాధికి సరైన మందు లేదు. క్యాన్సర్ బారినపడి ఏటా లక్షలాది మంది ప్రాణాలు కోల్పోతున్నారు. ఈ నేపథ్యంలో దీనికి సంబంధించి తాజాగా.. రష్యా అధ్యక్షుడు వ్లాదిమీర్ పుతిన్ కీలక వ్యాఖ్యలు చేశారు. క్యాన్సర్కు రష్యా శాస్త్రవేత్తలు వ్యాక్సిన్ను తయారుచేస్తున్నారని పేర్కొన్నారు. ప్రస్తుతం ఈ వ్యాక్సిన్ తయారీ.. కీలక దశలో ఉందని.. త్వరలోనే ప్రజలకు అందుబాటులకి తీసుకొస్తామని స్పష్టం చేశారు. మాస్కోలోని భవిష్యత్తు సాంకేతికతలపై నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా పుతిన్ మాట్లాడారు. క్యాన్సర్ వ్యాక్సిన్, రోగనిరోధక శక్తిని పెంచే కొత్త మందు తయారీకి అతి దగ్గర్లో ఉన్నాం. రాబోయే రోజుల్లో వీటిని చికిత్సల్లో ఉపయోగిస్తారని ఆశిస్తున్నానని అన్నారు. అయితే క్యాన్సర్లలో కూడా వివిధ రకాలుంటాయి. రష్యా శాస్త్రవేత్తలు తయారుచేస్తున్న వ్యాక్సిన్ ఏ రకమైన క్యాన్సర్లను నయం చేస్తుందనే దానిపై ఆయన స్పష్టత ఇవ్వలేదు. అయితే ఇప్పటికే కొన్ని దేశాలు వివిధ రకాల కాన్సర్లకు వ్యాక్సిన్లు తయారు చేసే పనిలో నిమగ్నమయ్యాయి.

జర్మనీకి చెందిన బయోఎన్టెక్ అనే సంస్థతో.. బ్రిటన్ ప్రభుత్వం క్యాన్సర్ వ్యాక్సిన్ కోసం ఒప్పందం చేసుకుంది. 2030 నాటికి 10 వేల మంది రోగులకు దీన్ని ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకుంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక ప్రకారం.. కొన్ని రకాల క్యాన్సర్లకు కారణమయ్యే హ్యూమన్ పాపిలోమా అనే వైరస్ను కట్టడి చేసేందుకు.. అలాగే కాలేయ క్యాన్సర్కు కారణమయ్యే హెపటైటిస్-బి నివారణకు అవసరమయ్యే 6 టీకాలకు అనుమతులు వచ్చేశాయి. ఇదిలాఉండగా.. భారత వైద్య పరిశోధన



మండలి గణాంకాల ప్రకారం చూసుకుంటే.. భారత్లో 2026 నాటికి 20 లక్షల మంది క్యాన్సర్ బారిన పడే అవకాశం ఉందని అంచనా. భారత్లో 2019లో ఏకంగా 12 లక్షల క్యాన్సర్ కేసులు నమోదయ్యాయి. ఇందులో 9.3 లక్షల మంది మరణించినట్లు లాన్సెట్ అనే జర్నల్లో ప్రచూరితమైంది. అయితే రష్యా వ్యాక్సిన్ అందుబాటులోకి వచ్చి సమర్థమంతగా క్యాన్సర్ను ఎదుర్కొంటే భారత్కు ఎంతగానో ప్రయోజనం ఉండనుంది.

# కాంగ్రెస్ హయాంలో తెలంగాణకు అన్యాయం జరిగింది

- కొమురవెల్లి ఆలయానికి సమీపంలో రైల్వే స్టేషన్ నిర్మాణానికి భూమి పూజ
- మెదక్, సిద్దిపేట రైల్వే లైన్లను బీజేపీయే ఇచ్చిందన్న కిషన్ రెడ్డి
- రీజినల్ రింగ్ రోడ్డు కోసం రూ.26 వేల కోట్లను కేంద్ర ప్రభుత్వం కేటాయిస్తోందని వెల్లడి



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: కాంగ్రెస్ హయాంలో తెలంగాణకు అన్యాయం జరిగిందని కేంద్రమంత్రి, బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి ఆరోపించారు. కొత్తపల్లి - మనోహరాబాద్ నూతన రైలు మార్గంలో సిద్దిపేట జిల్లా కొమురవెల్లి ఆలయానికి సమీపంలో రైల్వే స్టేషన్ నిర్మాణానికి మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్తో కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో రైల్వే స్టేషన్లు తక్కువగా ఉన్నాయన్నారు. 2014 రైల్వే బడ్జెట్లో తెలంగాణకు రూ. 250 కోట్లు కేటాయిస్తే ఇప్పుడు రూ. 6వేల కోట్లకు పెరిగిందని గుర్తు చేశారు. మెదక్, సిద్దిపేట రైల్వే లైన్లను కూడా బీజేపీ ప్రభుత్వమే ఇచ్చిందని గుర్తు చేశారు. రీజినల్ రింగ్ రోడ్డు కోసం రూ. 26 వేల కోట్లను కేంద్ర ప్రభుత్వం కేటాయిస్తోందన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం భూసేకరణ చేయకుండా నిర్లక్ష్యం వహించిందని ఆరోపించారు. కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం భూసేకరణ చేస్తే వెంటనే ఆర్ఆర్ఆర్ పనులు ప్రారంభమవుతాయన్నారు. కాగా, కొమురవెల్లి వద్ద హాల్ట్ స్టేషన్ నిర్మించాలని గవర్నర్ తమిళిసై, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి భక్తులు వినతి పత్రాలు ఇచ్చారు. వీరు ఈ అంశాన్ని రైల్వే శాఖ మంత్రి దృాష్టికి తీసుకు వెళ్లారు. దీంతో ఆలయానికి మూడు కిలో మీటర్ల దూరంలో స్టేషన్ను మంజూరు చేస్తూ రైల్వే శాఖ నిర్ణయం తీసుకుందని తెలిపారు.



# అనంత శక్తి సంపన్నుడు

# సూర్యభగవానుడు

## నేడు రధసప్తమి పర్వదినం

## అనంతకోటి జీవులకు ప్రాణప్రదం

**రధసప్తమి అంటే మనప్రత్యక్ష దేవదేవుడు సూర్యుడు జన్మదినమును జరుపుకుంటాం. రధసప్తమి రోజునుండి వేసవి కాలము ప్రారంబమవుతుంది . అందుకే రధసప్తమిరోజు తప్పకుండా సూర్య నమస్కారములు చేయాలి. మనకు ప్రతినిత్యము ప్రత్యక్షముగా కనిపించే దైవం సూర్యభగవానుడు. ప్రపంచములో అన్ని జీవరాసులకు వేడి, వెచ్చదనము, పాడిపంటలను, వెలుగును ఇచ్చేవాడు భాస్కరుడు. సుర్యారాధన మనకు వేద కాలమునుండి ఉంది. సూర్యుని పేరు సప్తిమ. ఏడు గుర్రాలను (ఏడు గుర్రముల పేర్లు వరుసగా గాయత్రి, బృహతి, ఉష్ణిక్, జగతి, త్రిష్ణుప్, అనుష్ణుప్, పంక్తి ) వంచిన రధము కలిగినవాడు. సప్తలోకములకు తన శక్తిని ప్రసాదించువాడు. సూర్య కిరణాలు ఏడురంగులకు నిదర్శనమని, రధసప్తమినాడు ఆకాసములో గ్రహ నక్షిత్ర సన్నివేసం రథమును పోలి ఉంటుంది కనుకనే ఈ తిథిని రధసప్తమి అని పేరు వచ్చింది.**

అనంతసక్తితో కూడుకొన్న కిరణాలు, తేజస్సు, శుద్ధమైన వాడు , భక్తులు అభయము ఇచ్చేవాడు. జగతికి వెలుగుకారకుడు, జ్యోతిర్మయుడు, శుభానిచ్చే ఆదిత్యుడు, చీకటి పారద్రోలేవాడు, భక్తుల కోరికలు తీర్చేవాడు ఆదిత్యుడు , మార్తాండుడు, శుభంకరుడు, భాస్కరుడు అయిన సూర్యనారాయణమూర్తికి నమస్కారములు అంటూ ధ్యానించాలి. సుర్యుడు ఆరోగ్య ప్రదాత. అది సైన్స్ ద్వారా కూడానిరూపించబడినది. సూర్య కిరణాలలో డి విటమిన్ కలదు. ఎముకలకు బలముగా వుంటాయి. కేన్సర్ రాకుండా కాపాడతాయి. ఒకప్పుడు సూర్యరశ్మి సమృద్ధిగా ఉండే భారతదేశంలో.. ప్రజలకు అసలు 'విటమిన్-డి' లోపమనేదే ఉండదని భావించేవారు. కానీ నేడది వట్టి అపోహేనని తాజా అధ్యయనాలన్నీ ర-ుజువుచేస్తున్నాయి. ప్రస్తుతం మన దేశంలో 90% మందికి విటమిన్-డి లోపం ఉంది.అన్నట్టు రధసప్తమి రొజు స్త్రీలు ఎన్నో నోములు చెయటానికి ప్రారంబధినముగా చెయుదురు. అక్షింతలు వేసుకొని నోములకు నాంది పలుకుదురు. శుద్ధ సప్తమికి 'రథసప్తమి' అని పేరు. ఈరోజు ఒక పరిపూర్ణ పర్వం. దీక్షానిర్వహణకి, వ్రతాచరణకి, సాధనాలకు ఈ సప్తమి ప్రసిద్ధి. ఏడాది పొడుగునా సూర్యారాధన చేసిన ఫలం ఈ దినం లభిస్తుంది. సూర్యునికి రాగి పాత్ర ద్వారా అర్ఘ్యాన్నివ్వడం, ఎర్రచందనం, ఎర్రపువ్వులతో అర్చన చేయడం వంటివి ఈ రోజు ప్రత్యేకతలు.ఈ మాఘమాసం లో రథసప్తమినాడు సూర్యుడిని పూజించే అవకాశం లేనివారు ఏదో ఓ ఆదివారం నాడు పూజించినా సత్ఫలితం ఉంటుందని పెద్దలంటారు .రథసప్తమి నాడు సూర్యోదయానికి పూర్వమే స్నానాదికాలు చేసి , సూర్యోదయానంతరం దానాలు చేయాలి . ఈరోజు సూర్య భగవానుని యెదుట ముగ్గు వేసి ,ఆవుపిడకల పై ఆవుపాలతో పొంగలి చేసి ,చిక్కుడు ఆకులపై ఆ పోంగలిని ఉంచి ఆయనకు నివేదన ఇవ్వాలి. సూర్యోదయం కాక ముందే నిద్ర లేచి స్నాన, జప, దానాదులన్ని చేస్తే అనేక కోట్ల పుణ్యఫలములను ఆయురారోగ్య సంపదలనిచ్చును.ఆ సమయమున ఏడు జిల్లేడు ఆకులను ధరించి నదీస్నానము చేసినచో ఏడు జన్మములలో చేసిన పాపములు నశిస్తాయని గర్గమహాముని ప్రబోధము. ఆమ్లగుణం గల రేగుపండూ, జిల్లేడు ఆకూ శిరస్సుకు ఎంతో మేలు చేస్తాయి. జిల్లేడు ఆకులోని రసాయనాలు జుట్టును గట్టిపరు-స్తుంది. మేదని చల్లబరుస్తుంది. అందుకే ఆరోజున నదుల్లోనూ కుదరకపోతే ఇంట్లోనయినా విధిగా అలా స్నానం చేస్తారు. వైద్యవిధానం, దేవతా మహిమ కలబోసిన పద్ధతి ఇది.

'రథ'శబ్దం గమనంలోని మార్పుని సూచిస్తుంది. సూర్యకిరణ ప్రసారం భూమికి లభించే తీరులో ఈ రోజునుండి ఒక మలుపు. ఈ మలుపులోని దేవతా ప్రభావాన్ని పొందేందుకు మన సంస్కృతిలో ఈ ఆనవాయితీని ప్రవేశపెట్టారు. రామాయణంలో రావణవధి సమయంలో శ్రీరాముడు 'ఆదిత్యహృదయం'తో సూర్యోపాసన చేసి విజయం సాధించాడు. భారతంలో ధర్మరాజు ధౌమ్యుని ద్వారా సూర్యాష్టోత్తర శతనామ మంత్రమాలను ఉపదేశం పొంది , ఆదిత్యా నుగ్రహంతో అన్న సమృద్ధిని, అక్షయపాత్రని సంపాదించాడు. శ్రీకృష్ణుని పుత్రుడు సాంబుడు సూర్యోపాసన ద్వారా కుష్టువ్యాధి నుండి విముక్తుడయ్యాడు. చారిత్రాకంగా మయూర కవి సూర్యశతక రచనతో



ఆరోగ్యవం తుడయ్యాడు. ఇలా పౌరాణిక చారిత్రకాధా రాలు రవికృపా వైభవాన్ని చాటి చెబు తున్నాయి. ఆదిత్య హృదయం అనే ఈ స్తోతము సూర్యభగవానుడి ని ఉద్దేశించినది. రామాయ ణం యుద్ధకాండలో శ్రీ రాము డు అలసట పొందినప్పుడు, అగస్త్య మహర్షి యుద్ధ స్థలానికి వచ్చి ఆదిత్య హృదయం అనే ఈ మంత్రాన్ని ఉపదేశిస్తారు.ఈ ఉపదేశము అయిన తరువాత శ్రీరాముడు రావణాసురుడిని నిహతుడిని చేస్తాడు. వాల్మీకి రామాయణం లోని యుద్ధకాండమునందు 107 సర్గలో ఈ అదిత్య హృదయ శ్లోకాలు వున్నాయి.

### ఈ రోజు చేయాల్సినవి

రథసప్తమి నాడు ఉప్పు తీసుకోకూడదు ఉప్పుని రథసప్తమినోడు తీసుకోకుండా ఉంటే మంచిది. అలానే పేదలకి ఈరోజు ఉప్పుని దానం చేయడం చాలా మంచిది. ఉపవాస వ్రతాన్ని ఆచరించే వాళ్ళు ఉప్పు తినకుండా కేవలం పండ్లను మాత్రమే తీసుకోవాలి ఇలా చేయడం వలన జీవితంలో అడ్డంకులు అన్నీ కూడా తొలగిపోతాయి.ఉద్యోగం కోసం చూసే వాళ్ళు వ్యాపారంలో లాభాలు రావాలని చూసే వాళ్ళు రథసప్తమినాడు ఎర్రని రంగులో ఉండే ఆవులకు బెల్లం తినిపిస్తే మంచిది గోమాతలో ముక్కోటి దేవతలు కొలువై ఉంటారని మనకి తెలిసిన విషయమే ఎర్రటి రంగులో ఉండే గోమాతకి బెల్లం తినిపిస్తే ముక్కోటి దేవతలు కూడా ఆనందిస్తారు. ఉద్యోగం వస్తుంది వ్యాపారం అభివృద్ధి చెందుతుంది.రథసప్తమి నాడు పుణ్య నదులులో స్నానం చేయడం కూడా చాలా మంచిది సూర్యోదయం వేళ స్నానం చేస్తే శుభ ఫలితాలు పొందవచ్చు. ఒకవేళ కనుక నది స్నానం చేయలేకపోతే నదీ జలాన్ని కొంచెం మీరు స్నానం చేసే నీటిలో కలుపుకుని చేస్తే కూడా మంచిది.అలానే రాగి పాత్రలో నీరు పోసి ఎర్రని పుష్పాన్ని అందులో ఉంచి దానితో సూర్యునికి అర్ఘ్యం సమర్పిస్తే కూడా ఎంతో మంచి కలుగుతుంది అదృష్టం వస్తుంది.రథసప్తమి నాడు మట్టికుండలో పాలను ఉంచి కొద్దిగా వేడి చేసిన తర్వాత సూర్యకిరణాలలో ఆ పాలని ఉంచి దానితో పరవాన్నం చేసి లక్ష్మీదేవికి సూర్య భగవానునికి నైవేద్యం పెడితే కూడా శుభ ఫలితాన్ని పొందొచ్చు. రథసప్తమి నాడు పసుపు రంగులో ఉండే బట్టలు, బెల్లం, రాగితో చేసిన వస్తువులు, గోధుమలు వంటివి దానం చేస్తే చాలా మేలు కలుగుతుంది.

### ఏడు గుర్రాలు ఎందుకంటే..

సూర్యుడు ఏడు గుర్రాలు ఏడు వారాలకు సంకేతాలు. ఈ ఏడు గుర్రాలను వేదఛందస్సులు అని అంటారు. గాయత్రి, త్రిష్టుప్, జగతి అనుష్టుప్, పంక్తి, బృహతి, ఉష్ణిక్ అనే ఏడు గుర్రాల రథంపై భానుడు స్వారీ చేస్తాడు. మేషం నుంచి మీనం వరకు ఉన్న పన్నెండు రాశుల్లో ప్రయాణిస్తారు. ఈ 12 రాశులను పూర్తి చేయడానికి సూర్యరథానికి ఏడాది సమయం పడుతుంది. సూర్యజయంతి అంటే సూర్యుడి పుట్టినరోజు కాదు.. రథాన్నెక్కి సూర్యుడు సాగించే ప్రయాణం ఈ రోజు నుంచి మొదలవుతుంది.

### ద్వాదశ రాశులలో సంచారం..

విశ్వం ఒక వృత్తంలా భావిస్తే.. దానికి 360 డిగ్రీలు ఉంటాయని గణితశాస్త్రం చెబుతోంది. సూర్యుడు రోజుకు ఒక డిగ్రీ చొప్పున సంచరిస్తూ 360 రోజులలో ఈ వృత్తాన్ని పూర్తిచేస్తాడు. అంటే ఒక సంవత్సరం. అందుకే జ్యోతిష్కులు ఈ సృష్టి చక్రాన్ని 12 రాశులుగా విభజించి, ఒక్కొక్క రాశిని 30 డిగ్రీలుగా విభజించారు. సూర్యుడు ఒక్కొక్క రాశిలో సంచరించే కాలాన్ని ఒక మాసంగా పరిగణించారు. మనకు కనిపించే సూర్యుడు ఒక్కడే అయినా, విశ్వంలో ఇంకా 11 మంది సూర్యులు ఉన్నట్లు పరిశోధకులు గుర్తించారు. కానీ మన భారతీయులు వేదకాలంలోనే ఈ ద్వాదశ ఆదిత్యులను కనుగొన్నారు. వారే మిత్ర, రవి, సూర్య, భగ, పూష, హిరణ్యగర్భ, మరీచి, ఆదిత్య, సవిత, అర్క, భాస్కరులు. వీరే ద్వాదశామాసాలకూ ఆధిదేవతలు. వీటి కారణంగానే 12 రాశులు ఏర్పడ్డాయి. సూర్యుడు ఒక్కొక్క మాసంలో ఒక్కొక్క రాశిలో సంచరిస్తాడు.

### ఉత్తర దిశలో ప్రయాణం..

మాఘమాసంలో "అర్క" నామంతో సంచరిస్తాడు. మాఘ అంటే పాపం లేనిది అని అర్థం. పుణ్యాన్ని ప్రసాదించే మాసం కాబట్టి ఈ మాసాన్ని మాఘమాసం అన్నారు. నిజానికి ఉత్తరాయణం మకర సంక్రాంతితో ఆరంభమైనా, రథసప్తమి నుంచే ఉత్తరాయణస్ఫూర్తి పూర్తిగా గోచరిస్తుంది. దక్షిణాయణం నుంచి విముక్తుడైన భాస్కరుడు ఈ రోజు నుంచే ఉత్తర దిక్కుగా ప్రకాశిస్తాడు. కాబట్టి రథసప్తమిని సూర్యగ్రహణ తుల్యంగా భావించి, పితృ, దేవరుషి తర్పణాలను ఇవ్వాలనే నియమాన్ని నిర్ణయించారు.

### శత్రు బాధలు తొలగిపోవడానికి..

సౌర కుటుంబంలో అన్ని ప్రాణులకు సూర్యుడే ఆత్మ. కాబట్టి సూర్యోపాసన చేస్తే రుణ, రోగ, శత్రుబాధలు నశిస్తాయి. మన మంత్రపుష్పాలలో ఒకటిగా పేర్కొనే 'యోపం పుష్పం వేదా, పుష్పవాన్ ప్రజావాన్, పశుమాన్ భవతి' అనే వాక్యాలు దీనికి సంబంధించినవే. సూర్యారాధన చేసేవాడు పుష్పవంతుడు, సంతానవంతుడు, పశు సంపద సమృద్ధివంతుడు అవుతాడు. సూర్యకాంతిలోని కిరణాల ప్రభావం వల్లే శరీరానికి సహజసిద్ధంగా విటమిన్ 'డి' లభిస్తుంది. సూర్యకిరణాలు శరీరంపై తప్పక ప్రసరించాలి. అందుకే వైదిక వాఙ్మయం.. సంధ్యావందనం, సూర్యనమస్కారాలు, అర్ఘ్యప్రధానం మొదలైన ప్రక్రియల్ని ప్రవేశపెట్టింది.

ఓ సూర్యా! సహస్రాంశో తేజోరాశీ జగపతే |
కరుణాకరే దేవ్ గృహాణార్ఘ్య నమోస్తుతే||

సప్తవిధం పాపం స్నానామ్మే సప్త సప్తికే|
సప్తవ్యాధి సమాయుక్తం హరమాకరి సప్తమి||

బ్రహ్మస్వరూప ఉదయే మధ్యాహ్నే తు మహేశ్వరః |
అస్తకాలే స్వయం విష్ణుః త్రయీమూర్తిర్దివాకరః ||

నమః సూర్యాయ శాంతాయ సర్వరోగ నివారిణే!
ఆయురారోగ్య ఐశ్వర్య దేహి దేహిదేవః జగత్పతే!!

జయాయ జయభద్రాయ హర్యశ్వాయ నమో నమః |
నమో నమ స్సహస్రాంశో ఆదిత్యాయ నమో నమః ||

ఓం భాస్కరాయ విద్మహే, మహర్ద్యుతికరాయ ధీమహి|
తన్నో ఆదిత్య ప్రచోదయాత్||

యదా జన్మకృతం పాపం మయాజన్మసు జన్మసు,|
తన్మేరోగంచ శోకంచ మాకరీ హంతు సప్తమీ||

జయాయ జయభద్రాయ హర్యశ్వాయ నమో నమః|
నమో నమః సహస్రాంశో ఆదిత్యాయ నమో నమః||
నమ ఉగ్రాయ వీరాయ సారంగాయ నమో నమః|
నమః పద్మప్రబోధాయ మార్తాండాయ నమో నమః||

సప్త సప్త మహా సప్త, సప్త ద్వీపా వసుంధరా|
సప్తార్క పర్ణ మాధాయ సప్తమి రథ సప్తమి||

ఆదిదేవ నమస్తుభ్యం ప్రసీద మమభాస్కర|
దివాకర నమస్తుభ్యం ప్రభాకర నమోస్తుతే ||

కాలాత్మా సర్వభూతాత్మా వేదాత్మా విశ్వతోముఖః |
జన్మమృత్యుజరావ్యాధిసంసారభయనాశనః ||

నమః సూర్య శాన్తాయ సర్వరోగ నివారిణే|
ఆయు రారోగ్య మైశ్వైర్యం దేహి దేవః జగత్పత్తే ||

ఉదయగిరి ముపేతం భాస్కరం పద్మహస్తాం|
సకల భువన నేత్రం నూ త్నరత్నోపధేయం||
తిమిరకరి మృగేంద్రం బోధకం పద్మినీ నాం|
సురవరమభి వంద్యం, సుందరం, విశ్వరూపం ||

ఈరోజు సూర్యభగవానుడిని ఎర్రటి పూలతో పూజించాలి. సూర్య నమస్కార ములు చేయాలి. ఏ విధంగా సూర్యుడు లోకానికి ఉపయోగపడి లోక బాంధవుడు అయ్యాడో అదే విధంగా లోకానికి ఉపయోగపడే మంచి పుత్రుడిని ఇమ్మని కోరుకుంటూ రథసప్తమి రోజు స్త్రీలు వ్రతం ఆచరిస్తారు. ఈ రోజు గొడుకు, చెప్పులు, ఎరుపు వస్త్రం, ఆవుపాలు, ఆవునెయ్యి దానం చేయడం మంచిది. రథసప్తమి రోజున సూర్యుడిని పూజించే అవకాశం లేనివారు ఎదో ఒక ఆదివారం రోజున పూజించినా సత్ఫలితం ఉంటుంది.



### తిరుపతిలో



తిరుమలలో రథసప్తమి కి టీడీడీ ప్రత్యేక ఏర్పాట్లు చేస్తోంది. 16 తిరుమల శ్రీవారి ఆలయంలో రథసప్తమి పర్వదినం జరగనుంది. రథసప్తమి నాడు ఉదయం నుంచి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఏడు వాహనాలపై స్వామివారు ఆలయ మాడ వీధుల్లో విహరించి భక్తులకు దర్శనమివ్వనున్నారు. సూర్యజయంతిగా జరుపుకుకొనే ఈ పర్వదినం నాడు ప్రత్యేకంగా సిద్ధం చేసిన ఏడు వాహనాల్లో స్వామి వారు దర్శనానికి ఏర్పాట్లు చేస్తున్నారు. ఉదయం నుంచి సాయంత్ర వరకు ఈ ఏడు వాహనాల ఊరేగింపు ఉంటుంది. దీనికి సంబంధించి అధికారులు సమయాలను వెల్లడించారు. 16న తిరుమలలో రథసప్తమి సందర్భంగా ప్రత్యేకంగా కార్యక్రమాలను ఖరారు చేసారు. ఒకేరోజు ఏడు వాహనాలపై స్వామివారు దర్శనం ఇవ్వనున్నారు. ఉదయం 5.30 నుంచి 8 గంటల వరకు (సూర్యోదయం ఉదయం 6.45 గంటలకు) – సూర్యప్రభ వాహనం పైన స్వామి వారి ఊరేగింపు ఉంటుంది. ఆ తరువాత ఉదయం 9 నుంచి 10 గంటల వరకు – చిన్నశేష వాహనం పైన మాడ వీధుల్లో స్వామి వారి ఊరేగింపు నిర్వహణకు నిర్ణయించారు. ఈ రెండు వాహనాల సేవలు తరువాత ఉదయం 11 నుంచి 12 గంటల వరకు – గరుడ వాహనం లో ఊరేగింపు ఉంటుంది. మధ్నాహ్నం 2 గంటల నుంచి 3 వరకు స్వామి వారి చక్రస్నానం ఉంటుందని అధికారులు వెల్లడించారు. వైసీపీ ఏడో జాబితా నేడు, కీలక మార్పులు – లిస్టులో సీనియర్లు..!! సాయంత్రం 4 నుంచి 5 గంటల వరకు – కల్పవృక్ష వాహనం పై మాడ వీధుల్లో భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. సాయంత్రం ఆరు గంటల నుంచి ఏడు గంటల వరకు అయిదో వాహనంగా సర్వ భూపాల వాహనం పైన స్వామి వారి ఊరేగింపు నిర్వహించాలని నిర్ణయించారు. ఆరో వాహనంగా సర్వభూపాల వాహనం పైన సాయంత్రం 6 గంటల నుంచి ఏడు గంటల వరకు ఊరేగింపు ఉంటుంది. ఈ వాహనాల ద్వారానే భక్తులకు స్వామి వారి దర్శనం కలగనుంది. చివరగా రాత్రికి 8 గంటల నుంచి 9 గంటలకు స్వామి వారు చంద్రప్రభ వాహనంలో మాడ వీధుల్లో విహరిస్తారు. రథ సప్తమి పర్వదినం కారణంగా ఆలయంలో నిర్వహించే కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్ర దీపాలంకార సేవలను టిటిడి రద్దు చేసింది.

సూర్య
cinema@suryaa.com
విజయవాడ
శుక్రవారం
16 ఫిబ్రవరి 2024


# సుందరం మాస్టర్

## ట్రైలర్ లాంచ్



ఆర్ టీ టీం వర్క్స్, గోల్ డెన్ మీడియా పతాకాలపై మాస్ మహారాజా రవితేజ, సుధీర్ కుమార్ కుర్రు నిర్మిస్తున్న చిత్రం 'సుందరం మాస్టర్'. ఈ చిత్రంలో హర్ష చెముడు, దివ్య శ్రీపాద ప్రధాన పాత్రలు పోషిం చారు. కళ్యాణ్ సంతోష్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం ఫిబ్రవరి 23న విడుదల కాబోతోంది. ఈ క్రమంలో మెగాస్టార్ చిరంజీవి చేతుల మీదుగా ట్రైలర్ను రిలీజ్ అయింది. ట్రైలర్ లాంచ్ ఈవెంట్లో చిత్ర యూనిట్ మాట్లాడుతూ.. వీడియో సందేశం ద్వారా చిరంజీవి మాట్లాడుతూ.. సుందరం మాస్టర్ ట్రైలర్ చాలా బాగుంది. హర్ష కోసమే ఈ పాత్ర పుట్టినట్టుగా ఉంది. తనకు తాను, తన టాలెంట్ను తాను నమ్ముకుని హర్ష ఈ స్థాయికి వచ్చాడు. ఈ రోజు హీరో స్థాయికి ఎదిగాడు. హర్షను నమ్మి నిర్మాత సుధీర్, దర్శకుడు కళ్యాణ్ సంతోష్ ఈ చిత్రాన్ని తీశారు. ఆసాంతం వినోదాత్మకంగా ఈ చిత్రం ఉంటుందని అర్థం అవుతోంది. కామెడీనే కాకుండా ఎమోషన్ కూడా ఇందులో ఉందని చెబుతున్నారు. ఇలాంటి వినూత్న ప్రయోగాలను ఆడియెన్స్ ఎప్పుడూ ఆదరిస్తారు. ఈ చిత్రం పెద్ద విజయాన్ని సాధించాలి అని అన్నారు. నిర్మాత సుధీర్ కుమార్ మాట్లాడుతూ.. రవితేజ గారితో కలిసి ఈ చిత్రాన్ని నిర్మించాను. ఆయన సహకారం ఎప్పటికీ మరువలేను. ఆల్రెడీ సినిమాను చూశాను. మూవీ చాలా బాగా వచ్చింది. మేం అంతా మెగాస్టార్ చిరంజీవి గారి అభిమానులు. ఆయన ఫోటో పెట్టుకునే షూటింగ్ స్టార్ట్ చేశారు. ఈ రోజు ఆయన మా ట్రైలర్ను రిలీజ్ చేయడం ఆనందంగా ఉంది అని అన్నారు.

# పద్మ వ్యూహంలో చక్రధారి

## తప్పకుండా ప్రేక్షకులని అద్భుతంగా అలరిస్తుంది

యంగ్ ట్యాలెంటెడ్ ప్రవీణ్ రాజ్ కుమార్ హీరోగా శశికాటిక్కో, ఆషు రెడ్డి కీలక పాత్రలలో సంజయ్రెడ్డి బంగారవు దర్శకత్వంలో ఓ యూనిక్ ప్యూర్ లవ్ ఎమోషనల్ డ్రామా రూపొందు తోంది. కె.ఓ.రామరాజు నిర్మిస్తున్న ఈ చిత్రానికి 'పద్మ వ్యూహంలో చక్రధారి'అనే ఆసక్తికరమైన టైటిల్



పెట్టారు. ఈ సందర్భంగా టైటిల్ లాంచ్ ప్రెస్ మీట్ నిర్వహించారు. ముఖ్య అతిదిగా వచ్చిన దర్శకుడు శ్రీరామ్ ఆదిత్య మాట్లాడుతూ..'పద్మ వ్యూహంలో చక్రధారి' టైటిల్, పోస్టర్ చాలా ఆసక్తి కరంగా వున్నాయి. ప్రవీణ్ రాజ్ కుమార్, ఆషు రెడ్డి, శశికా టిక్కో, మదునందన్, భూపాల్ రాజు. చిత్ర బృందం అందరికీ ఆల్ ది బెస్ట్. ఈ సినిమా ఖచ్చితంగా మంచి విజయం సాధిస్తుందనే నమ్మ కం వుంది" అన్నారు. దర్శకుడు కృష్ణ చైతన్య మాట్లాడుతూ.. 'పద్మ వ్యూహంలో చక్రధారి' పేరు చాలా యునిక్గా వుంది. కంటెంట్ కూడా భిన్నంగా వుంటుంది. ప్రవీణ్ రాజ్ కుమార్ చాలా హార్డ్ వర్క్ చేశారు. ఈ సినిమాలో పని చేసిన అందరికీ ఆల్ ది బెస్ట్. సినిమా పెద్ద విజయం సాధించాలి' అని కోరారు. ఈ చిత్ర దర్శకుడు సంజయ్రెడ్డి బంగారవు మాట్లాడుతూ.. 'పద్మ వ్యూహంలో చక్రధారి' మంచి కంటెంట్ తో తీసిన సినిమా. చాలా కష్టపడి తీశాం. రాయలసీమ ప్రాంతం అంటే ఇన్నాళ్లు గొడవలు ఫ్యాక్షన్ ఇవే చూశారు ఈప్రాం తంలో ఉన్న స్వచ్ఛమైన ప్రేమని చూపించబోతున్నాం గ్రామీణ నేపథ్యంలో జరిగే ఈ కథని ప్రేక్షకులు ఆదరిస్తారని ఆశిస్తున్నాం' అని కోరారు.

# షోటైమ్ సిరీస్ సిద్ధం

ఇమ్రాన్ హష్మీ, మహిమా మక్వానా, మౌని రాయ్, రాజీవ్ ఖం డేల్వాల్, శ్రీయా శరణ్, విశాల్ వశిష్ఠ, నీరజ్ మాధవ్, విజయ్ రాజ్, నసీరుద్దీన్ షా కీలక పాత్రల్లో నటించిన వెబ్ సిరీస్ షోటైమ్. ధర్మాటిక్ ఎంటర్టైన్మెంట్ పై సుమిత్ రాయ్, షోరన్నర్ మిహిర్ దేశాయ్ రూపొందించారు మరియు రచించారు. దీనికి మిహిర్ దేశాయ్ మరియు అర్చిత్ కుమార్ దర్శకత్వం వహించారు. సుమిత్ రాయ్, మిథున్ గంగోపాధ్యాయ, లారా చాందిని స్క్రీన్ ప్లే అందించగా, జెహాన్ హండా , కరణ్ శ్రీకాంత్ శర్మ సంభాషణలు రాశారు. ఎంతో ఆసక్తిగా ఎదురు చూ స్తున్న సిరీస్ షోటైమ్ ట్రైలర్ విడుదలైంది. డబ్బు, వ్యాపారం, గ్లామర్, సంబంధాలు, జీవనశైలి, బాలీవుడ్లో అత్యంత రహస్యంగా ఉంచబడిన అన్ని రహస్యాలను షోటైమ్ మార్చి 8న డిస్నీ+ హాట్స్టార్లో ప్రత్యే కంగా విడుదల కానుంది. కరణ్ జోహార్ మాట్లాడుతూ, షోటైమ్ అనేది పరిశ్రమలోని అనేక విభిన్న ఛాయలను ప్రదర్శించే కార్యక్రమం. షోబిజ్, గ్లిట్జ్, గ్లామర్, డ్రామా ఉన్నప్పటికీ, సెట్ల వెనుక బయటకు చెప్పని భావోద్వేగ రోలర్కోస్టర్ను కూడా ఇది తాకుతుంది. ఈ షో ప్రేక్షకులను పరిశ్రమలోని వ్యక్తుల జీవితాలకు దగ్గరగా తీసుకు రావడానికి మరియు షో/సినిమా నిర్మాణం వెనుక ఏమి జరుగుతుందో చూపించే ప్రయత్నం. ఇది ప్రతి దాన్నీ




కొద్ది మొత్తంలో కలిగి ఉంటుంది. అలాంటి కథను చెప్పడానికి డిస్నీ+ హాట్స్టార్ కంటే మెరుగైన ప్రదేశం మరొకటి లేదు అని అన్నారు.

# బెర్లిన్ ఫిల్మ్ ఫెస్టివల్లో అల్లు అర్జున్



ఇటీవల పుష్ప చిత్రంలో ఉత్తమ నటనకు గాను ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ జాతీయ పురస్కారం అందుకున్న సంగతి తెలిసిందే. భారతదేశంలో సినీ రంగంలో అత్యున్నత పురస్కారంగా భావించే ఈ ఉత్తమనటుడి పురస్కారం అందుకున్న ఏకైక తెలుగు నటుడుగా అల్లు అర్జున్ రికార్డు క్రియేట్ చేసిన సంగతి తెలిసిందే. అయితే తాజాగా ఐకాన్ స్టార్ మరో అరుదైన గౌరవాన్ని పొందారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా భావించే బెర్లిన్ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్లో ఇండియన్ సినిమా తరవున ప్రాతినిధ్యం వహించే అవకాశం అల్లు అర్జున్కు దక్కింది. ఈ సందర్భంగా ఆయన బెర్లిన్ 74వ ఇంటర్నేషన్ ఫిల్మ్ ఫెస్టివల్లో పాల్గొనేందుకు గురువారం జర్మనీకి పయనమయ్యారు పుష్ప చిత్రంతో ఆయన ప్రతిభ ప్రపంచమంతటా గుర్తించిన సంగతి తెలిసిందే. ఆగస్టు 15న విడుదల కానున్నపుష్ప-2 ,చిత్రంలో ఆయన ప్రపంచమంతటా మరింత పాపులారిటిని పొందనున్నారు.

# పుల్వామా అమరవీరులకు ఘనంగా

## నివాళులర్పించిన మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్

మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ మోస్ట్ అవైటెడ్ ఎయిర్ ఫోర్స్ యాక్షనర్ 'ఆపరేషన్ వాలెంటైన్' చిత్ర బృందం పుల్వామా స్మారక ప్రదేశాన్ని సందర్శించింది. 2019 ఫిబ్రవరి 14న జమ్మూ-శ్రీనగర్ జాతీయ రహ దారిపై భారత భద్రతా సిబ్బందిని తీసుకువెళుతున్న వాహనాల కాన్వాయ్పై జరిగిన ఉగ్ర దాడిలో40 మంది సీఆర్పీఎఫ్ జవాన్లు అమరులయ్యారు. ఉగ్రదాడిలో అమరులైన సీఆర్పీఎఫ్ జవాన్లకు వరుణ్ తేజ్, చిత్ర బృందం ఘనంగా నివాళులర్పించారు. ఆపరేషన్ వాలెంటైన్ భారతదేశం



వైమానిక దళ ధైర్య సాహసాలు, త్యాగాల స్ఫూర్తితో నిజమైన సంఘటనల ప్రేరణతో రూపొందించారు. ఇది దేశభక్తి, ఎడ్జ్ ఆఫ్ ది సీట్ థ్రిల్లర్. మన వైమానిక దళ వీరుల అసమానమైన స్ఫూర్తిని, పోరాటాన్ని, భయంకరమైన వైమానిక దాడులలో ఎదుర్కొన్న సవాళ్లను అద్భుతంగా చుపించనున్నారు. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్ ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. గ్రిప్పింగ్ టీజర్, వందేమాతరం, గగనాల చార్ట్ బస్టర్ సాంగ్స్ తో హ్యుజ్ బజ్ క్రియేట్ చేసింది. ఈ చిత్రంతో వరుణ్ తేజ్ బాలీవుడ్ డెబ్యు చేస్తున్నారు ఇండియన్ ఎయిర్ ఫోర్స్ పైలట్గా కనిపించనున్నారు. రాడార్ ఆఫీసర్ పాత్రలో మానుషి చిల్లర్ కనిపించనుంది. రుహానీ శర్మ మరో కీలక పాత్ర పోషిస్తున్నారు.

# ఊరు పేరు భైరవకోన

## ప్రీమియర్స్కు యూనిమస్ గా బ్లాక్ బస్టర్ రెస్పాన్స్



యంగ్ ట్యాలెంటెడ్ సందీప్ కిషన్ మ్యాజికల్ ఫాంటసీ అడ్వెంచర్ మూవీ 'ఊరు పేరు భైరవకోన'. విఐ ఆనంద్ దర్శకత్వం వహిస్తున్నారు. కావ్య థాపర్, వర్ష బొల్లమ్మ కథానాయికలుగా నటించారు. హాస్య మూవీస్ బ్యానర్పై రాజేష్ దండా లావిష్ స్కేల్ లో నిర్మించారు. ఏకే ఎంటర్టైన్మెంట్స్పై అనిల్ సుంకర సగర్వంగా సమర్పిస్తున్నారు. బాలాజీ గుత్తా ఈ చిత్రానికి సహ నిర్మాత. ఈ చిత్రం ప్రమోషనల్ కంటెంట్ ప్రేక్షకులలో హ్యూజ్ బజ్ను క్రియేట్ చేశాయి. ఇప్పటికే ప్రదర్శించిన ప్రీమియర్స్ కు బ్లాక్ బస్టర్ రెస్పాన్స్ వచ్చింది. ఈ చిత్రం శుక్రవారం (ఫిబ్రవరి16) ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు వస్తోంది. ఈ నేపథ్యంలో చిత్ర బృందం బ్లాక్ బస్టర్ ప్రీమియర్స్ సక్సెస్ ప్రెస్ మీట్ ని నిర్వహించింది.

బ్లాక్బస్టర్ ప్రీమియర్స్ సక్సెస్ ప్రెస్ మీట్లో హీరో సందీప్ కిషన్ మాట్లాడుతూ.. దాదాపు వంద ప్రీమియర్ షోలు పడ్డాయి. థియేటర్స్కి వచ్చిన ప్రతి ఒక్క ఆడియన్కి థాంక్స్. పాటలు, ట్రైలర్కు మీరు ఇచ్చిన రెస్పాన్స్, మా మీద మీరు పెట్టుకున్న నమ్మకానికి చాలా రుణపడి వున్నాం. ముందుగా చెప్పినట్లే ప్రిమియర్ షో టికెట్ వున్న వారు ఆ టికెట్ తో 20శాతం డిస్కౌంట్ వివాహ భోజనంబు లో రిడీమ్ చేసుకోవచ్చు. ఇది నా తరవున ప్రేక్షకులకు చిరు కానుక. ప్రీమియర్స్ కు అద్భుతమైన రెస్పాన్స్ వస్తోంది. నా పెర్ఫార్మెన్స్ని చాలా మెచ్చుకున్నారు. ఇది చాలా గొప్ప ఆనందాన్ని ఇచ్చింది. మా టీం అందరికీ థాంక్స్. ప్రీమియర్స్ చూసిన ఆడియన్స్ యూనిమస్గా సినిమా హిట్, చాలా బావుందని అన్నారు. చిన్నపిల్లల నుంచి పెద్ద వాళ్ళ వరకూ చూడటానికి ఒక ఫాంటసీ రొమాంటిక్ ఎంటర్ టైనర్ని తీశాం. ఫ్యామిలీ ఆడియన్స్ అంతా చూసే సినిమా ఇది. ప్రేక్షకులందరీ రెస్పాన్స్ కోసం ఎదురు చుస్తున్నాం" అన్నారు. నిర్మాత అనిల్ సుంకర మాట్లాడుతూ.. 'ఊరు పేరు భైరవకోన' ప్రీమియర్స్ అద్భుతమైన స్పంధన వస్తోంది. ఈ స్పంధన ముందే ఊహించాం. సందీప్, ఆనంద్, రాజా.. టీం అంతా చాలా హార్డ్ వర్క్ చేశారు. సెట్స్ అద్భుతంగా వున్నాయి. సంగీత దర్శకుడు శేఖర్ చంద్ర గొప్ప మ్యూజిక్ ఇచ్చారు. ప్రీమియర్స్ ఈ రేంజ్ లో సక్సెస్ అవ్వడం, ప్రతి ఒక్కరూ సినిమా చాలా అద్భుతంగా వుందని చెప్పడం చాలా పాజిటివ్ సైన్. ప్రీమియర్స్ టార్గెట్ కోటి రూపాయిలకి పైగా హిట్ చేయడం ఆనందాన్ని ఇచ్చింది. రేపు థియేటర్స్ కూడా అద్భుతంగా వుండబోతుంది" అన్నారు.

# శివకార్తికేయన్-ఏఆర్ మురుగదాస్

## పూజా కార్యక్రమాలతో ప్రారంభం



శివకార్తికేయన్ హీరోగా, ఏఆర్ మురుగదాస్ దర్శకత్వంలో శ్రీ లక్ష్మి మూవీస్ పాన్ ఇండియా స్థాయిలో భారీగా నిర్మిస్తున్న చిత్రం నిన్న పూజా కార్యక్రమాలో లాంఛనంగా ప్రారంభమైయింది. తెలుగు, తమిళ్ లో గ్రాండ్ గా రూపొందుతున్న ఈ చిత్రం షూటింగ్ ఈ ఉదయం మొదలైయింది. అనేక బ్లాక్బస్టర్ చిత్రాలను అందించి ఏఆర్ మురుగదాస్ దర్శకత్వంలో టాప్ లీగ్ యాక్టర్ శివకార్తికేయన్ హీరోగా రాబోయే యాక్షన్ చిత్రం గురించిన వార్తలను విన్న అభిమానులు థ్రిల్ అయ్యారు. షూటింగ్ ప్రారంభ మైనట్లు అధికారికంగా ధృవీకరించడం అభిమానులకు గొప్ప ఆనందాన్ని ఇచ్చింది. దర్శకుడు ఏఆర్ మురుగదాస్ తన పాపులర్ స్టోరీ టెల్లింగ్ స్టయిల్లో, యునిక్ సెట్టింగ్తో చిత్రాన్ని రూపొందించాలని ప్లాన్ చేస్తున్నారు. ఈ రాబోయే మాస్టర్పీస్ హై యాక్షన్- ప్యాక్డ్ అనుభూతిని అందిస్తుంది. వరుసగా బ్లాక్బ స్టర్ హిట్లను అందజేస్తున్న హీరో శివకార్తి కేయన్ కెరీర్లో ఇది బిగ్గెస్ట్, గ్రాండియస్ట్ చిత్రం కానుంది. శివకార్తికేయన్ ఇంతకు ముందు చూసినట్లుగా కాకుండా పూర్తిగా ప్రత్యేకమైన, స్టైలిష్ అవతార్ లో కనిపిస్తారు. ట్యాలెంటెడ్ కన్నడ నటి రుక్మిణి వసంత్ ఈ చిత్రంలో కథానాయికగా నటించనున్నారు. శ్రీ లక్ష్మి మూవీస్ సంస్థ పాన్ ఇండియా స్థాయిలో భారీ ఎత్తున ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. మ్యూజిక్ కంపోజర్ రాక్స్టార్ అనిరుధ్ ఈ చిత్రానికి సంగీతం సమకూరుస్తున్నారు.

# జాతి రత్నాల ఫరియా

మొదటి సినిమాలో చాలా అల్లరిగా కనిపించిన జాతి రత్నాలు బ్యూటీ ఫరియా అబ్దుల్లా కుర్రాళ్ళ మనసులో చిట్టిగా అలానే నిలిచిపోయింది. తర్వాత పలు డిఫరెంట్ సినిమాలతో ఆకట్టుకునే ప్రయత్నం చేసినప్పటికీ కూడా ఆమెకు మొదటిసారి వచ్చినంత గుర్తింపు మాత్రం ఆ తర్వాత రాలేదు. అయినప్పటికీ కూడా ఏమాత్రం కాన్ఫిడెన్స్ కోల్పోకుండా డిఫరెంట్ కదలను సెలెక్ట్ చేసుకునే ప్రయత్నం చేస్తుంది. ఫారియా అబ్దుల్లా సోషల్ మీడియాలో కూడా చాలా చలాకీగా కనిపిస్తూ ఉంటుంది. విఐ ఆనంద్ స్పెషల్ ఇంటర్వ్యూ అప్పుడప్పుడు తన గ్లామర్ తో కూడా అమ్మడు షాక్ ఇచ్చేలా దర్శనమిస్తోంది. రీసెంట్ గా ఈ బ్యూటీ ఇచ్చిన మరొక స్టిల్ చూస్తే ఎవరైనా సరే షాక్ అవ్వాల్సిందే. గతంలో



ఇంతకంటే ఘాటుగా కనిపించినప్పటికి కూడా ఈ లుక్కు మాత్రం చాలా అందంగా ఉంది అంటూ పాజిటివ్ రియాక్ట్ అవుతున్నారు. షర్టు బటన్స్ తీసేసిన అమ్మడు చాలా గ్లామర్ గా హైలైట్ గా నిలిచింది. నాబి అందాలను హైలెట్ చేస్తూ మళ్ళీ సైలెన్స్ అంటే ఎలా అని కామెంట్ చేసురున్నారు. నెవ్వర్ బిఫోర్ అనేలా స్టిల్ ఇచ్చిన ఈ బ్యూటీ ఫోటోకు కుర్రాళ్ళు ఫిదా అవుతున్నారు. ఇక ఈ బ్యూటీకి మాత్రం మంచి గ్లామర్ రోల్ పడితే ఆమె రేంజ్ పెరిగే అవకాశం ఉంటుంది అని కూడా పాజిటివ్గా రియాక్ట్ అవుతు న్నారు. ఇక ఫారియా కూడా అదే తరహాలో అవకాశాలు అందుకోవడానికి ప్రయత్నం చేస్తుంది. రెగ్యులర్ కమర్షియల్ సినిమాలు కాకుండా డిఫరెంట్ కంటెంట్ ఉన్న సినిమాలలో గ్లామర్ రోల్స్ చేస్తే బాగుంటది అనే ఆలోచనతో అడుగులు వేస్తోంది. ఇక చివరిగా ఈ బ్యూటీ రవితేజ రావణాసుర సినిమాలో ఒక ప్రత్యేకమైన పాత్రలో నటించింది. అయితే ఆ సినిమా మాత్రం అనుకున్నంత స్థాయిలో సక్సెస్ కాలేదు. ప్రస్తుతం చేతిలో రెండు సినిమాలు ఉన్నట్లుగా తెలుస్తోంది. ఒకటి తమిళంలో రూపొందుతుండగా మరొకటి తెలుగులో అల్లరి నరేష్ సినిమా కావడం విశేషం. ఎలాగైనా ఏ రెండు సినిమాలతో మళ్ళీ బౌన్స్ ప్యాక్ అవ్వాలని చూస్తోంది. ఆ మధ్య ఈ బ్యూటీ ఒక లేడీ ఓరియంటెడ్ సినిమా చేసేందుకు కూడా ఒప్పుకుంది. కానీ మళ్ళీ ఎందుకో ఆ సినిమా అప్డేట్స్ ఆ తర్వాత పెద్దగా రాలేదు. మరి స్టార్ హీరోలతో ఫారియా ఎప్పుడో చాన్స్ అందుకుంటుందో చూడాలి.

# సమంత హెల్త్పాడ్



మొదటి సినిమాలో చాలా అల్లరిగా కనిపించిన జాతి రత్నాలు బ్యూటీ ఫరియా అబ్దుల్లా కుర్రాళ్ళ మనసులో చిట్టిగా అలానే నిలిచిపోయింది. తర్వాత పలు డిఫరెంట్ సినిమాలతో ఆకట్టుకునే ప్రయత్నం చేసినప్పటికీ కూడా ఆమెకు మొదటిసారి వచ్చినంత గుర్తింపు మాత్రం ఆ తర్వాత రాలేదు. అయినప్పటికీ కూడా ఏమాత్రం కాన్ఫిడెన్స్ కోల్పోకుండా డిఫరెంట్ కదలను సెలెక్ట్ చేసుకునే ప్రయత్నం చేస్తుంది. ఫారియా అబ్దుల్లా సోషల్ మీడియాలో కూడా చాలా చలాకీగా కనిపిస్తూ ఉంటుంది. విఐ ఆనంద్ స్పెషల్ ఇంటర్వ్యూ అప్పుడప్పుడు తన గ్లామర్ తో కూడా అమ్మడు షాక్ ఇచ్చేలా దర్శనమిస్తోంది. రీసెంట్గా ఈ బ్యూటీ ఇచ్చిన మరొక స్టిల్ చూస్తే ఎవరైనా సరే షాక్ అవ్వాల్సిందే. గతంలో ఇంత కంటే ఘాటుగా కనిపించినప్పటికి కూడా ఈ లుక్కు మాత్రం చాలా అందంగా ఉంది అంటూ పాజిటివ్ రియాక్ట్ అవుతున్నారు. షర్టు బటన్స్ తీసేసిన అమ్మడు చాలా గ్లామర్ గా హైలైట్ గా నిలిచింది. నాబి అందాలను హైలెట్ చేస్తూ మళ్ళీ సైలెన్స్ అంటే ఎలా అని కామెంట్ చేసురున్నారు. నెవ్వర్ బిఫోర్ అనేలా స్టిల్ ఇచ్చిన ఈ బ్యూటీ ఫోటోకు కుర్రాళ్ళు ఫిదా అవుతున్నారు. ఇక ఈ బ్యూటీకి మాత్రం మంచి గ్లామర్ రోల్ పడితే ఆమె రేంజ్ పెరిగే అవకాశం ఉంటుంది అని కూడా పాజిటివ్గా రియాక్ట్ అవుతు న్నారు. ఇక ఫారియా కూడా అదే తరహాలో అవకాశాలు అందుకోవడానికి ప్రయత్నం చేస్తుంది. రెగ్యులర్ కమర్షియల్ సినిమాలు కాకుండా డిఫరెంట్ కంటెంట్ ఉన్న సినిమాలలో గ్లామర్ రోల్స్ చేస్తే బాగుంటది అనే ఆలోచనతో అడుగులు వేస్తోంది. ఇక చివరిగా ఈ బ్యూటీ రవితేజ రావణాసుర సినిమాలో ఒక ప్రత్యేకమైన పాత్రలో నటిం చింది. అయితే ఆ సినిమా మాత్రం అనుకున్నంత స్థాయిలో సక్సెస్ కాలేదు. ప్రస్తుతం చేతిలో రెండు సినిమాలు ఉన్నట్లుగా తెలుస్తోంది. ఒకటి తమిళంలో రూపొందుతుండగా మరొకటి తెలుగులో అల్లరి నరేష్ సినిమా కావడం విశేషం. ఎలాగైనా ఏ రెండు సినిమాలతో మళ్ళీ బౌన్స్ ప్యాక్ అవ్వాలని చూస్తోంది. ఆ మధ్య ఈ బ్యూటీ ఒక లేడీ ఓరియంటెడ్ సినిమా చేసేందుకు కూడా ఒప్పుకుంది.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185, SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.